జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 110 విశాఖపట్నం | సోమవారం 4 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00




## ప్రతి భారతీయుడూ గర్వపడే క్షణం.. టీకాకు ఆమోదంపై ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జనవరి 3, ప్రజాపాలన** : ప్రతిభారతీయుడూ గర్వించే క్షణం రానే వచ్చిందని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. మేడిన్ ఇండియా పథకంలో భాగంగా రూపొందించిన రెండు దేశీయ కరోనా నిరోధక టీకాలకు డీసీజీఐ ఆమోదం తెలిపిన నేపథ్యంలో తక్షణం టీకా పంపిణీ ప్రారంభించనున్నట్లు ప్రధాని చెప్పారు. ఇకపై భారత దేశం కోవిడ్ రహితం కాబోతోందని మోదీ పేర్కొన్నారు. రెండు వ్యాక్సిన్లకు డీసీజీఐ (డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా) అనుమతి మంజూరు చేసిందని, ఆరోగ్యవంతమైన, కోవిడ్ రహిత భారత దేశానికి మార్గం సుగమమైందని తెలిపారు. ఈ సందర్భంగాకఠోరంగా శ్రమించిన శాస్త్రవేత్తలను, ఇన్నోవేటర్స్‌ను అభినందిస్తూ, భారతీయులందరికీ ప్రధాని అభినందనలు తెలిపారు. స్ఫూర్తిదాయకమైన పోరాటాన్ని మరింత బలోపేతం చేసే నిర్ణయాత్మక మలుపుగా ఈ పరిణామాలను అభివర్ణించారు. సీరమ్ ఇండియా, భారత్ బయోటెక్ తయారు చేసిన వ్యాక్సిన్లకు డీసీజీఐ అనుమతి ఇచ్చిందని, దీంతో ఆరోగ్యవంతమైన, కోవిడ్ రహిత భారత దేశానికి మార్గం సుగమమైందని తెలిపారు. అత్యవసర వినియోగానికి అనుమతులు పొందిన ఈ రెండు వ్యాక్సిన్లు మన దేశంలోనే తయారు కావడం ప్రతి భారతీయునికి గర్వకారణమని మోదీ పేర్కొన్నారు. దీనినిబట్టి స్వయం సమృద్ధ భారత దేశం కోసం కంటున్నకలలను నిజం చేయడానికి మన శాస్త్రవేత్తలు ఎంత ఆత్రుతపడుతున్నారో తెలుస్తోందని తెలిపారు. స్వయం సమృద్ధ భారత్ మూలాలు దయతో వ్యవహరించడం, అందరినీ సంరక్షించడం అని పేర్కొన్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో సైతం అసాధారణంగా కృషి చేసిన వైద్యులు, వైద్య సిబ్బంది, శాస్త్రవేత్తలు, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు, కరోనా యోధులకు మరోసారి ధన్యవాదాలు చెప్పున్నట్లు పేర్కొన్నారు. అనేక మంది

# గొప్ప చరిత్రకు సీఎం వైఎస్ జగన్ శ్రీకారం

### హెూం మంత్రి మేకతోటి సుచరిత

**గుంటూరు, జనవరి 4 (ప్రజా పాలన)** : ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఉనికి కోల్పోతామన్న భయంతోనే రాష్ట్రంలో ప్రతిపక్షం కులాల మధ్య చిచ్చు పెడుతోందని హెూం మంత్రి మేకతోటి సుచరిత నిప్పులు చెరిగారు. ఆదివారం ఆమె గుంటూరు జిల్లా పేరేచర్లలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అశాంతి సృష్టించేందుకు ప్రతిపక్షం చేస్తున్న పనులు దురదృష్టకరమన్నారు. "ఇంత పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తున్నది ఒక్క జగన్ ప్రభుత్వమే. గుడిసెలు లేని రాష్ట్రం కావాలన్నదే మహానేత దివంగత వైఎస్సార్ ఆలోచన. పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలన్నది సీఎం వైఎస్ జగన్ సంకల్పం. లక్షల మందికి ఇళ్ల స్థలాల పంపిణీ దేశంలో చరిత్రగా నిలిచిపోతుంది. ప్రతి మహిళను లక్షాధికారి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే. ఆయన గొప్ప చరిత్రకు శ్రీకారం చుట్టారు. భూములు కొనుగోలు చేసి



పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని" సుచరిత పేర్కొన్నారు.

**కనీవినీ ఎరుగని రీతిలో ఇళ్ల పట్టాల పంపిణీ:శ్రీరంగనాథరాజు**

కనీవినీ ఎరుగని రీతిలో ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతోందని గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద లేఅవుట్ పేరేచర్లలో ఏర్పాటు చేశామన్నారు. పేరేచర్లలో 18,482 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేశామని తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీని ప్రతిపక్ష నేత కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు చరిత్ర హీనుడుగా నిలిచిపోతారని ధ్వజ మెత్తారు. పేరేచర్ల లేఅవుట్‌ను మోడల్ లేఅవుట్‌గా తీర్చిదిద్దుతామ ని, రూ. 7 వేల కోట్లతో మౌలిక సదు పాయాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి శ్రీరంగనాథరాజు వెల్లడిం చారు.

**ప్రజలు సంతోషంగా ఉంటే చంద్రబాబుకు ఇష్టం ఉండదు: మోపిదేవి**

నవరత్నాల్లో ప్రధానమైన పథకం ఇళ్ల పట్టాల పంపిణీ అని వైసీపీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. పాదయాత్రలో పేదల కష్టాలను వైఎస్ జగన్ చూశారని, ప్రజలంతా ఆనందంగా ఉండాలన్నదే ఆయన ఆలోచన అని పేర్కొన్నారు. అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాల ద్వారా ఆస్తి హక్కు కల్పిస్తున్నామని, ఏడాదిన్నర కాలంలోనే అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇళ్ల పట్టాల పంపిణీ నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే చంద్రబాబు.. కులమతాల పేరుతో గొడవ చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు సంతోషంగా ఉంటేచంద్రబాబుకు ఇష్టంఉండదని మోపిదేవి ధ్వజమెత్తారు.

## సావిత్రి భాయి పూలె జీవితం నేటి తరాలకు ఆదర్శం : సూరేపల్లి సుజాత


### సావిత్రి భాయి పూలె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి. :స్నేహ సంస్థల చైర్మన్ శివ భాగ్యారావు



**హైదరాబాద్, జనవరి 3 (ప్రజాపాలన)** : స్త్రీల హక్కుల గురించి మాట్లాడింది ,స్త్రీ సమస్యలపై మొదట పోరాడింది పూలె దంపతులే అని , స్త్రీ జనోద్ధరణ అనగానే మొదట గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలె అని,కానీ ఆ తల్లికి తగిన గుర్తింపు దక్కక పోవడం బాధాకరం అన్నారు ప్రముఖ రచయిత్రి సూరేపల్లి సుజాత . సావిత్రి భాయి 190వ జయంతిని పురస్కరించుకుని అంబెడ్కర్ రాజనీతి మూమెంట్ , సావిత్రిబాయి పూలె ఎడ్యుకేషనల్ , చారిటబుల్ ట్రస్ట్ , స్నేహ సంస్థల ఆధ్వర్యంలో అంబెడ్కర్ రాజనీతి మూమెంట్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన స్నేహ సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్త్రీ లందరికి సావిత్రి భాయి పూలె జీవితం ఆదర్శం అన్నారు . స్త్రీ జనోద్ధరణ అనగానే మొదట సావిత్రి భాయి పూలె గుర్తుకు రావాలని ఆమె మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కిందన్నారు. స్త్రీ ల గురించి , వారి సమస్యల గురించి మొట్ట మొదటి సారిగా వ్రాసి , వాటిని 190ఏళ్ళ క్రితమే అచ్చు వేసిన చరిత్ర సావిత్రి భాయి పూలె దన్నారు . నేటికి కూడా కుల అహంకార సంఘటనలు జరుగుతున్న సమయంలో ఆనాడే సావిత్రి భాయి పూలె చాలా సమస్యలు ఎదుర్కొని స్త్రీ జనోద్ధరణకు పోరాడారన్నారు . స్త్రీ అంటే


మిగతా 6లో..


## నేడు తాడిపత్రిలో జేసీ సోదరుల ఆమరణ దీక్ష



**తాడిపత్రి, జనవరి 4 (ప్రజాపాలన)** : సోమవారం తాడిపత్రిలో మాజీ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి ఆయన సోదరుడు ప్రభాకర్‌రెడ్డి ఆమరణ దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను రాజకీయాలకు వాడుకుంటున్నా రని, అందువల్ల దీక్ష చేస్తున్నట్లు జేసీ సోదరులు తెలిపారు. అయితే తాడిపత్రిలో 144 సెక్షన్, 30యాక్టు అమలులో ఉందని, ర్యాలీలు, ధర్నాలకు పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి అని డీఎస్పీ చైతన్య చెప్పారు. కొవిడ్ నిబంధనలు, 144 సెక్షన, 30 పోలీసుయాక్ట్‌ల వంటి నిబంధనలతో పోలీసులు అడ్డుకుంటే వాహనాల్లో వెళ్లి నిరసన చేపడుతామని జేసీ ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చొని దీక్ష చేయనున్నామని తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారులు కలిసి ఎస్సీ, ఎస్టీ యాక్ట్ దుర్వినియోగం

## 5న కోచి-మంగళూరు ఎల్ఎన్జీ పైపులైన్ జాతికి అంకితం

**న్యూఢిల్లీ, జనవరి 3 (ప్రజాపాలన)** : కోచి-మంగళూరు నేచురల్ గ్యాస్ పైపులైన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతికి అంకితం చేయనున్నారు. ఇది 'ఒకే దేశం-ఒకే గ్యాస్ గ్రిడ్' దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు ఒక మైలురాయి కానున్నదని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోపాటు కర్ణాటక, కేరళ రాష్ట్రాల గవర్నర్లు, సీఎంలు పాల్గొంటారని వెల్లడించింది. 450 కిలోమీటర్ల దూరం గల ఈ పైపులైన్‌ను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ గెయిల్ (ఇండియా) నిర్మించింది. ప్రతిరోజూ 12




మిలియన్ల మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను రవాణా చేయడం దీని సామర్థ్యం. కేరళలోని కోచి లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్జీ) రీ గ్యాసిఫికేషన్ టర్మినల్ నుంచి కర్ణాటలోకి దక్షిణ కన్నడ జిల్లా మంగళూరుకు ఈ పైపులైన్ ద్వారా గ్యాస్ రవాణా అవుతుంది. కేరళలోని ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కడ్, మల్లపురం, కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాల మీదుగా ఈ పైపులైన్ సాగుతుంది. హరిజోంటల్ డైరెక్షనల్ డ్రిల్లింగ్ మెథడ్ ద్వారా 100కి పైగా కేంద్రాల్లో నీటి సంస్థల మీదుగా ఈ గ్యాస్‌లైన్ మార్గంలో పైపులైన్ నిర్మించడం ఇంజినీరింగ్ విభాగానికే సవాల్‌గా మారింది. దీనికోసం రూ. 3,000 కోట్లు గెయిల్ ఖర్చు చేసింది.

## చెన్నైలో టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అరెస్టు

**చెన్నై, జనవరి 3 (ప్రజాపాలన)** : చెన్నై నగరంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ బీటెక్ రవి అరెస్టు అయ్యారు. ఆయన్ను ఆదివారం పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆయనను ఎందుకు అరెస్టుచేశారని అడిగిన ప్రశ్నకు పోలీసులు నీళ్లు నములుతున్నారు. అయితే, కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మగా ఉన్న బీటెక్ రవి.. ఎమ్మెల్సీగా కూడా కొనసాగుతున్నారు. ఈయన ఎవరూ ఊహించని విధంగా చెన్నైలో అరెస్ట్ అయ్యారు. ఓ దళిత మహిళ హత్యను నిరసిస్తూ ర్యాలీ చేపట్టిన ఆయనను పోలీసులు



ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడటమే

# నిజమైన ప్రజాస్వామ్యం

మోదీ సర్కారుపై సోనియా గాంధీ ఫైర్



**న్యూఢిల్లీ, జనవరి 3, ప్రజాపాలన :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో 39 రోజులుగా రైతులు పోరాటం చేస్తున్నా మోదీ సర్కారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పోరాటానికి మద్దతుగా, ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఆదివారం ఆమె ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. రైతులు డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా ఈ వీడియో సందేశంలో ఆమె డిమాండ్ చేశారు. 'మన రైతులు 39 రోజులుగా ఢిల్లీ నడివీధుల్లో పోరాటం చేస్తున్నారు. ఓ వైపు చలి చంపేస్తున్నా రైతులు లెక్క చేయకుండా పోరాటం చేస్తున్నారు. వారి ఆరోగ్యాన్ని, ప్రాణాలను ఫణంగా పెట్టి ఢిల్లీ వీధుల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంత చలిలో వారి పరిస్థితిని చూస్తోంటే దేశ పౌరులతోపాటు నాకు కూడా ఆందోళనగా ఉంది. ఇప్పటికే 50 మంది వరకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అయినా మోదీ సర్కారులో చలనం రావడం లేదు. రైతు ఉద్యమంపై మోదీ సర్కారు ఇంత కర్కశంగా ప్రవర్తించడం దారుణం. రైతులు ఇంత తీవ్ర ఆందోళనలు చేస్తున్నా కేంద్ర మంత్రులు కానీ, మోదీ కానీ వారిని చర్చలకు పిలిచి వారి డిమాండ్లను పరిష్కరించే ప్రయత్నం చేయకపోవడం శోచనీయం. వెంటనే వారి డిమాండ్లను నెరవేర్చాలి. రైతులే వద్దని నినదిస్తున్న ఆ మూడు చట్టాలను రద్దు చేయాలి.' అని సోనియా గాంధీ డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైతుల పట్ల ఇంత అహంకారపూరితంగా ప్రవర్తించింది ఒక్క మోదీ సర్కారేనని సోనియా ఎద్దేవా చేశారు. రైతుల కన్నీరు దేశానికి, పాలకులకు మంచిది కాదని మోదీ సర్కారు గుర్తెరగాలని హితవు పలికారు. రైతులు, కార్మికుల ప్రయోజనాలను కాపాడటమే అసలైన ప్రజాస్వామ్యమని సోనియా గాంధీ స్పష్టం చేశారు. మోదీ సర్కారు ఇది గుర్తెరిగి రైతులు వ్యతిరేకిస్తున్న మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ 39 రోజులుగా ఢిల్లీలో రైతులు పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా బంద్ కూడా నిర్వహించారు. అయినప్పటికీ మోదీ సర్కారు వ్యవసాయ చట్టాలను మార్చే యోచన చేయడం లేదు. కొత్తగా ప్రవేశ పెట్టిన వ్యవసాయ చట్టాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయనీ, రైతులతో చర్చించి వారి అనుమానాలను నివృత్తి చేస్తామని బీజేపీ సర్కారు చెబుతోంది. రైతులు కూడా అంతే పట్టుదలతో చట్టాలను రద్దు చేయాల్సిందేనంటూ ఢిల్లీలో దీక్షలు చేస్తున్నారు.

# ప్రతి భారతీయుడూ గర్వపడే క్షణం

(మొదటిపేజీ తరువాయి)

జీవితాలను కాపాడినందుకు ఎన్నటికీ వారికి కృతజ్ఞతాబద్ధంగా ఉంటామన్నారు. తాజా పరిమాణం కరోనాపై పోరాటంలో మూలమలుపుకు దారి తీస్తుందని ఆరోగ్యకరమైన, కరోనా రహిత దేశ నిర్మాణానికి ఇప్పుడు మార్గం సుగమమైందని ప్రధాని పేర్కొన్నారు.కాగా సీరం ఇన్‌స్టిట్యూట్ తయారు చేసిన కోవిషీల్డ్, భారత్ బయోటెక్ తయారు చేసిన కోవాక్సిన్ వ్యాక్సిన్ల ఎమర్జెన్సీ వినియోగానికి ఆదివారం ఆమోదం లభించింది. వీటి పరిమిత వినియోగానికి అనుమతించినట్లు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా వీజీ సోమని తెలిపారు.

# చెన్నైలో టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. బీటెక్ రవి అరెస్టుకు గల కారణాలను పరిశీలిస్తే, గత నెల 18వ తేదీన కడప జిల్లా పెద్దకుడాలలో ఓ దళిత మహిళ హత్యకు గురైంది. దళిత మహిళ కుటుంబానికి న్యాయం చెయ్యాలంటూ బీటెక్ రవి ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఛలో పులివెందుల ర్యాలీ నిర్వహించారు. అయితే, దీనిపై బాధిత దళిత మహిళ కుటుంబ సభ్యులు టీడీపీ ర్యాలీకి అభ్యంతరం వ్యక్తం చేస్తూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్య జరిగిన రెండు రోజుల్లోనే పోలీసులు నిందుతులను పట్టుకున్నారని, తమ కుటుంబానికి న్యాయం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ నేతలు ర్యాలీ చేయడం ద్వారా తమ కుటుంబ పరువుకు భంగం వాటిల్లిందని దళిత మహిళ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు బీటెక్ రవి, మరో 20 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే చెన్నైలో ఉన్న బీటెక్ రవిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ కక్షసాధింపు రాజకీయాలకు ఈ అరెస్ట్ ఓ నిదర్శనమన్నారు. ఎస్సీ మహిళ హత్యాచారం కేసులో నిందితులను వదిలేసి, ఈ ఘటనను వెలుగులోకి తెచ్చిన టీడీపీ నేతలను అరెస్టు చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. అటు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా ట్విట్టర్‌లో ఈ ఘటనపై స్పందించారు. ఛలో పులివెందుల కార్యక్రమంలో పాల్గొని మహిళల్ని కాపాడమంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని అరెస్ట్ చేశారని, ఈ అరెస్టును తాను ఖండిస్తున్నానని తెలిపారు. పోలీసులకు, జగన్‌కు టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ మహిళలకు రక్షణ కల్పించడంపై లేకపోవడం బాధాకరమన్నారు.

# నేడు తాడిపత్రిలో జేసీ సోదరుల ఆమరణ దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

కాకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఆ సెక్షనల కింద అర్హులైన వారిపై కేసులు నమోదు చేస్తామని హామీ ఇచ్చేంతవరకు దీక్ష విరమించేది లేదని ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

# సొంతింటి కల సాకారమే లక్ష్యం : మంత్రి వనిత



**చాగల్లు, జనవరి 3 (ప్రజాపాలన) :** మహిళలకు వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యతిస్తుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలో బ్రాహ్మణగూడెం, దారవరం, మార్కొండపాడు, చంద్రవరం, మల్లవరం, గౌరిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు మంత్రి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల పేరు మీదే ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం గొప్పవిషయమన్నారు. నియోజకవర్గంలో 12, 603 మందికి ఇళ్ల పట్టాలు సిద్ధం చేశామన్నారు. ఇందునిమిత్తం రూ. 226.85 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆత్కూరి దొరయ్య, సుంకర రాయుడు, ముప్పిడి మహా లక్ష్మణుడు, దుర్గా మల్లేశ్వరరావు, ఎంపిడిఒ బి.రామ్ ప్రసాద్, తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు, వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**దేవరపల్లి :** మండలంలో 70 ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంపిణీ చేశామని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు తెలిపారు. మండలంలోని గౌరీపట్నం, బంధపురం, దుద్దుకూరు, రామన్నపాలెం గ్రామాల్లో పేదలకు ఆదివారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.40 కోట్లతో 253 ఎకరాలు సేకరించామని, దానిద్వారా అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గౌరీపట్నంలో 385 మందికి పట్టాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కెవికె.దుర్గారావు, గోపాలపురం ఎఎంసి ఛైర్మన్ జనార్ధన్‌రావు, పార్టీ మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, గౌరీపట్నం సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ అచ్యుతరావు, కె.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఎం.రామకృష్ణ, ఎంపిడిఒ ఎంపిడిఒ ప్రసాద్, హౌసింగ్ ఎఇ పి.సూర్యారావు, ఇఒపిఆర్‌డి ఉమామహేశ్వర శర్మ, కార్యదర్శి అలేఖ్య సువర్చల, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేదల సొంతింటి కల సాకారం : పుప్పాల**

**గణపవరం :** పేదల సొంతింటి కలను జగన్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. ఆదివారం అదవికొలను, పెదనింద్రకొలను, చానమిల్లి, క్రొవ్విడి గ్రామాల్లో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సంకు సత్యకుమార్, బ్రహ్మానందం, పుప్పాల మెహర్‌కుమార్, తహశీల్దార్ సుందర్‌సింగ్, డిటి చలపతిరావు, ఆర్ఐ ఆర్,సుబ్బారావు, ఎంపిడిఒ మహాలక్ష్మి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యలమంచిలి :** వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని కాజా ఈస్ట్, కాజా వెస్ట్, ఊటాడ గ్రామాల్లోని లబ్ధిదారులకు కాజా తూర్పు సొసైటీలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం కో ఆపరేటివ్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ, ఎంఎల్‌సి మేకా శేషుబాబు, రాష్ట్ర కార్యదర్శి చెల్లెం ఆనంద్ ప్రకాష్, యలమంచిలి మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, పాలకొల్లు మండల కన్వీనర్ మైకేల్ రాజు, గుబ్బల వేణు, గుబ్బల రామకృష్ణ, ఇనుకొండ రవి, సూర్యప్రభ, గుర్రాల వెంకటరావు పాల్గొన్నారు.

**చింతలపూడి :** నిరుపేదల సొంతింటి కలను వైసిపి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజ అన్నారు. మండలంలోని పట్టాయిగూడెం, శెట్టివారిగూడెం, యర్రంపల్లి, ప్రగఢవరం గ్రామాల్లో ఇళ్ల స్థలాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సాధ్యంకాలని పథకాలను సిఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగ్గవరపు జానకిరెడ్డి, మిర్యాల దిలీప్, రాజేష్ నాయుడు, యువరాజు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అందించిన గొప్ప మేధావి డా.బీఆర్ అంబేద్కర్

## చేవెళ్లలో మాస్టర్ కీ టీవీ కార్యాలయం ఏర్పాటు కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య









**చేవెళ్ల, జనవరి 3 (ప్రజాపాలన) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ఎంతో గొప్పదని చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలె యాదయ్య అన్నారు. ఆదివారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలో మాస్టర్ కి అంబేద్కర్ టీవీ డైరెక్టర్ బురాన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాస్టర్ కీ టీవీ కార్యాలయాన్ని ఆయన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే 190 వ జయంతి రోజున చేవెళ్ళలో అంబేడ్కర్ టీవీని ప్రారంభించడం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందని చెప్పారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలు సర్వ హక్కులు కలిగి స్వేచ్ఛా స్వాతంత్ర భారతంలో జీవిస్తున్నారని తెలిపారు.

ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ల ఆధారంగా రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరూ ఆ ఫలాలను అనుభవిస్తున్నారని వారు పేర్కొన్నారు. నేడు పదవులు ఉద్యోగాలు అనుభవిస్తున్న ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కుల ద్వారానే ముందుకు సాగుతున్నారని వివరించారు.

ఒకప్పటి దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన భర్త అనంతరం దేవాలయ దర్శనానికి వెళితే దర్శనానికి రానివ్వని సంఘటనను గుర్తు చేశారు. తరువాత రాజ్యాంగం అందించిన హక్కుల ద్వారా తాను ప్రధాని అయి మళ్లీ దైవ దర్శనం చేసుకున్నానంటే అంబెడ్కర్ రచించిన రాజ్యాంగ పుణ్యమేనని ఇందిరా గాంధీ చెప్పిన మాటలను వారు వెల్లడించారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఎన్నో మార్పులు జరిగాయని తెలిపారు. నా భారత ప్రజలు బాగుండాలని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి మనకు రాజ్యాంగం అందించారని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాల కోసం వారి ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న దళిత రత్న అవార్డు గ్రహీత పూలే అంబేద్కర్ సేవా పురస్కారం అవార్డు గ్రహీత మాస్టర్ కి అంబేద్కర్ టీవీ డైరెక్టర్ బురాన్ ప్రభాకర్ కృషి చేస్తున్న తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వికేంద్రీకరణ పద్ధతిలో అంబేద్కర్ టీవీ యాజమాన్యం బహుజనుల అభివృద్ధి కోసం మాస్టర్ కీ పేరుతో వార్తా స్రవంతి అందించేందుకు కృషి చేయడం ఎంతో అభినందనీయమని వారు అన్నారు. ప్రస్తుతం మీడియా విభాగం లో ఎన్నో పత్రికలు మరెన్నో టీవీ ఛానల్లో సమాజంలో భాగంగా వార్తలను అందిస్తున్న పోటీ తత్వాన్ని అనుసరించి మరెన్నో వార్తలను అందించలేని ఈ క్రమంలో మాస్టర్ కి టీవీ అందించడానికి చేవెళ్ల నియోజకవర్గం లో స్థాపించడం శుభ పరిణామమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ టీవీ మాస్టర్ కీ వ్యవస్థాపకులు , సీఈఓ శివభాగ్య రావు, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకట్ స్వామి, చేవెళ్ళ ఎంపీపీ విజయలక్ష్మీ రమణారెడ్డి, చేవెళ్ళ జడ్పీటీసీ మాలతీ కృష్ణారెడ్డి , వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, చేవెళ్ళ సర్పంచ్ శైలాజ ఆగిరెడ్డి, చేవెళ్ల ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, తహసిల్దార్ బుచ్చయ్య పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కడమంచి నారాయణ దాస్, సావిత్రీ భాయి పూలే ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయురాలు మణి దాస్, బురాన్ శోభారాణి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల బాలిక కిడ్నాప్ కేసులో వీడని మిస్టరీ.. అతడే ఎత్తుకెళ్లాడా..?

**రాజమండ్రి, జనవరి 3 (ప్రజా పాలన) :** ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి లో కిడ్నాప్ కలకలం రేగింది. ఇంటి బయట ఆడుకుంటున్న ఐదేళ్ల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. లేస్ ప్యాకెట్ ఇస్తామంటూ నమ్మించి తీసుకెళ్లి కిడ్నాప్ చేశాడు. రాజమండ్రిలోని దుర్గమ్మ గుడి వీధికి చెందిన చిన్నారి రోహిణి ఇంటి ఎదుట ఆడుకుంటోంది. అదే సమయంలో అక్కడికి బైక్ పై వచ్చిన ఓవ్యక్తి లేస్ ప్యాకెట్ కొనిస్తానంటూ బాలికను తీసుకెళ్లాడు. చిన్నారి కనిపించకపోవడంతో కంగారుపడిన తల్లిదండ్రులు చుట్టుకపక్కల ఇళ్లలో గాలించారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలు ప్రారంభించారు. అతడే ఎత్తుకెళ్లాడా..? బాలిక కిడ్నాప్ వ్యవహారంలో ఓ వ్యక్తిని తల్లిదండ్రులు అనుమానిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం చిన్నారి రోహిణిని పెంచుకుంటానని., తనకిచ్చేయాలని ఓ వ్యక్తి అడిగినట్లు చెప్తున్నారు. ఇప్పుడు అతడే పాపను ఎత్తుకెళ్లి ఉండొచ్చని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంతకీ అతను ఎవరనేది వారు ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులు చెప్పిన గుర్తుల ఆధారంగా పోలీసులు దుండగుడ్ని గుర్తించే పనిలో ఉన్నారు. మరోవైపు పాప కిడ్నాప్ కు గురవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కిడ్నాపర్లు చిన్నారిని ఏం చేస్తారోనని కంగారు పడుతున్నారు. పోలీసులు మాత్రం వీలైనంత త్వరగా పాప ఆచూకీ కనుక్కుంటామని ధీమాగా చెప్తున్నారు. ఇప్పటికే పాప ఫోటోలను రాజమండ్రితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లకు పంపామన్నారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ల వద్ద నిఘా పెట్టినట్లు తెలిపారు. అలాగే చెక్ పోస్టుల వద్దకూడా తనిఖీలు జరుపుతున్నామన్నారు. అలాగే చిన్నారి రోహిణి కుటుంబంతో ఎవరికైనా విభేదాలున్నాయా? అనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి బెదిరింపు కాల్స్ గానీ, డబ్బులు డిమాండ్ చేస్తూ గానీ ఫోన్లు రాకపోవడంతో పాపను పెంచుకుంటానన్న వ్యక్తే కిడ్నాప్



చేసినట్లు ప్రాధమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లో కిడ్నాప్ కలకలం రేగింది. ఇంటి బయట ఆడుకుంటున్న ఐదేళ్ల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. లేస్ ప్యాకెట్ ఇస్తామంటూ నమ్మించి తీసుకెళ్లి కిడ్నాప్ చేశాడు. రాజమండ్రిలోని దుర్గమ్మ గుడి వీధికి చెందిన చిన్నారి రోహిణి ఇంటి ఎదుట ఆడుకుంటోంది. అదే సమయంలో అక్కడికి బైక్ పై వచ్చిన ఓవ్యక్తి లేస్ ప్యాకెట్ కొనిస్తానంటూ బాలికను తీసుకెళ్లాడు. చిన్నారి కనిపించకపోవడంతో కంగారుపడిన తల్లిదండ్రులు చుట్టుకపక్కల ఇళ్లలో గాలించారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలు ప్రారంభించారు.

**అతడే ఎత్తుకెళ్లాడా..?**

బాలిక కిడ్నాప్ వ్యవహారంలో ఓ వ్యక్తిని తల్లిదండ్రులు అనుమానిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం చిన్నారి రోహిణిని పెంచుకుంటానని., తనకిచ్చేయాలని ఓ వ్యక్తి అడిగినట్లు చెప్తున్నారు. ఇప్పుడు అతడే పాపను ఎత్తుకెళ్లి ఉండొచ్చని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంతకీ అతను ఎవరనేది వారు ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులు చెప్పిన గుర్తుల ఆధారంగా పోలీసులు దుండగుడ్ని గుర్తించే పనిలో ఉన్నారు. మరోవైపు పాప కిడ్నాప్ కు గురవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీర వుతున్నారు. కిడ్నాపర్లు చిన్నారిని ఏం చేస్తారోనని కంగారు పడుతు న్నారు.పోలీసులు మాత్రం వీలైనంత త్వరగా పాప ఆచూకీ కనుక్కుంటామని ధీమాగా చెప్తున్నారు. ఇప్పిటికే పాప ఫోటోలను రాజమండ్రితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లకు పంపామన్నారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ల వద్ద నిఘా పెట్టినట్లు తెలిపారు. అలాగే చెక్ పోస్టుల వద్దకూడా తనిఖీలు జరుపుతున్నామన్నారు. అలాగే చిన్నారి రోహిణి కుటుంబంతో ఎవరికైనా విభేదాలున్నాయా? అనే కోణంలోనూ పోలీసులు విచారిస్తు న్నారు. ఇప్పటివరకు ఎలాంటి బెది రింపు కాల్స్ గానీ, డబ్బులు డిమాండ్ చేస్తూ గానీ ఫోన్లు రాకపోవడంతో పాపను పెంచుకుంటానన్న వ్యక్తే కిడ్నాప్ చేసినట్లు ప్రాధమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.

## సావిత్రిబాయి పూలేకు భారత రత్న ఇవ్వాలి

ఉప్పాల మురళి గౌడ్



**బాపట్ల, ప్రజాపాలన :** సావిత్రిబాయి పూలే కు భారత రత్న అవార్డు ఇవ్వాలని బీసీ బడుగు,బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పాల మురళి గౌడ్ కోరారు. ఆదివారం బాపట్లలో జరిగిన సావిత్రీ బాయి పూలే 190 వజయంతి వేడుకలు సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ముందుగా సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయని, సమాజంలో అంటరానితనం, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి, మహిళలను చైతన్యవంతులను చేయడంలో ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. భారత దేశం లో మహిళా విద్య ఆవశ్యకతను గుర్తించి నాటి సాంఘిక దురాచారాలను పురుషాధిక్యతను ఎదుర్కోటానికి తన జీవితాన్ని అంకితం చేసిన తొలి మహిళా ఉపాధ్యాయనీ, సాంఘిక సంస్కర్త ,సామాజిక విప్లవ కారిణి ,సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. సావిత్రిబాయి జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా అధికారికంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు.

# సావిత్రిబాయి పూలె జన్మదిన వేడుకలు





**బాపట్ల, ప్రజాపాలన :** జనవరి మూడవ తారీఖు, సావిత్రిబాయి పూలె నూట తొంబై జన్మదిన వేడుకలు బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ బాపట్ల వారి ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించుట జరిగినది . ఈ కార్యక్రమములో భాగముగా తొలుత బాపట్ల మండల ఆఫీస్ వద్ద గల మహాత్మ జ్యోతిబా పూలె మరియు శ్రీమతి సావిత్రిబాయి పూలె గార్ల విగ్రహములను పుష్పాలంకరణ చేయుట జరిగినది . తదుపరి బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు గొర్ల శ్రీనివాస రావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలె సేవలు, అణగారిన జాతులకు మరి ముఖ్యముగా స్త్రీ విద్యపట్ల వారు చేసిన కృషిని గుర్తు చేయుట జరిగినది. తదుపరి మారం రామకోటి వైసీపీ పట్టణ ప్రచార కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలె జన్మదినమును మహిళా సాధికారత దినముగాను మరియు మహిళా ఉపాధ్యాయ దినముగాను జరుపుగొనుట జరుగుతున్నది అని చెప్పారు, ఆదే బుజ్జిప్రభుత్వ టీచర్ మరియు సంఘం సేవకురాలు మాట్లాడుతు సావిత్రిబాయి పూలె ప్రధమ మహిళా అధ్యాపకురాలిగా చేసిన సేవలను కొనియాడినారు . చేజెర్ల సతీష్ ఏపీ రజక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతు బీసీ జాతుల మహిళలు ఈ స్థాయిలో ఉండుటకు సావిత్రిబాయి పూలె సేవలే ప్రధాన కారణమని పేర్కొన్నారు ఈ కార్యక్రమములో లంబు సాంబయ్య సీనియర్ అడ్వకేట్ చీమకుర్తి కృష్ణ చైతన్య గుంటూరు జిల్లా నాయి బ్రాహ్మణా సంఘ కార్యదర్శి ఉప్పాల కృష్ణ గౌడ్ సీనియర్ గౌడ సంఘ నాయకులు వైవి నరసింహ రావు సీనియర్ పాత్రికేయులు మరియు బీసీ నాయకులు బోయిన వెంకట శ్రీనివాస రావు ఉపాధ్యక్షుడు, బాపట్ల మద్దిబోయిన తాతయ్య మాజీ రైల్వే బోర్డు మెంబెర్ మరియు సీనియర్ బీసీ నాయకులు షేక్ ఇలియాజ్ , కరెస్పాండంట్ డాక్టర్.సంక్షేమ సంఘం నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ భావపురి విద్యాసంస్థలు మరియు గౌరవ సలహాదారులు బిసీ జాయంట్ యాక్షన్ కమిటీ బాపట్ల తదితరులు పాల్గొని కార్యక్రమమును విజయవంతము చేసినారు తదనంతరము మిఠాయిలు పంచి శ్రీమతి సావిత్రి బాయి పూలె గారిని స్మరించుకుంటం జరిగినది

## టీడీపీ నేత కొడాలికి ఘన నివాళి



**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల మండలం భర్తిపూడి గ్రామం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి సాంబశివరావు పెద ఖర్మ కు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,మాజీ ఎంపీపీ మానం విజేత, బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, తదితర నాయకులు,మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉమా శంకర్, సుకన్యల వివాహ మహెూత్సవానికిహాజరైన నరేంద్ర వర్మ



**బాపట్ల, ప్రజాపాలన :** నందిరాజు తోట గ్రామం లో దాసరి వెంకటేశ్వర రావు కుమారుడు ఉమా శంకర్, సుకన్యల వివాహమహెూత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు బాల కోటేశ్వరరావు, మరీదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు



**బాపట్ల, ప్రజాపాలన :** గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు నని ఉపాధ్యాయులు జి ఎస్ ప్రసాద్ సయ్యద్ కబీర్ పేర్కొన్నారు. చదవడం నాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి మోర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులకు కథలు చెప్పారు. ఈ సందర్భంగా కథలు బాగా చదివిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చర్యలు

### నరసరావుపేట పట్టణ విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సస్పెన్షన్

**నరసరావుపేట. ప్రజాపాలన :** నరసరావుపేట పట్టణ విద్యుత్ శాఖలో విధులు నిర్వహించే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏడుకొండలుని సస్పెన్షన్ చేసినట్లుగా సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి అందినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే ఒక హెచ్. టి స్థాయి విద్యుత్ వాడకం దారునికి తాను వాడుకున్న విద్యుత్ కి ప్రతినెలా మీటర్ రీడింగ్ తీసి బిల్లు తయారికి గుంటూరు లో ఉన్న సంబంధించిన ఆకౌంట్స్ అధికారులకు పంపితే వారు బిల్లును విద్యుత్ వాడకం దారునికి కరంటు వాడకం చెల్లిచవలసిన బిల్లు మొత్తము తెలియజేస్తారు. రీడింగ్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్థాయి అధికారి మాత్రమే తీయవలసి ఉంటుంది. కీలకమైన రీడింగ్ తీసే ప్రక్రియ లో సంబంధిత నరసరావుపేట పట్టణ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విధులలో అలసత్వం వహించిన



కారణంగా విద్యుత్ వాడకం దారునివాడకం పెరిగి,రీడింగ్ ఒక్కసారిగా తీయడం వల్ల బిల్లుఅధిక మొత్తంలో రావడం జరిగింది. దీనిపై విద్యుత్ వాడకం దారుడు ఆ శాఖ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసారు తదుపరి ఆశాఖలో పనిచేసే విద్యుత్ తనిఖీ విభాగం, విజిలెన్స్ విభాగం పూర్తిగా పరిశీలించారు ఆయొక్క రిపోర్టును సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం అధికారులకు పంపారు.

కేవలం నరసరావుపేట పట్టణ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విధుల నిర్వహణ లో నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ వాడకం దారుడు ఇబ్బందులకు గురయ్యారు అని నిర్ధారించి ఏడుకొండలు ని సస్పెండ్ చేయడం జరిగింది. ఈ అంశంపై నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని సంప్రదించగా ఏడుకొండలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి సస్పెన్షన్ ఉత్తర్వులు అందజేసి డేటెడ్ ఆక్నోలెడ్జిమెంట్ ని పై అధికారులకు పంపటం జరిగింది అని తెలిపారు.

## భారత దేశంలోనే మొదటి ప్రధాన ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి



**నకరికల్లు, ప్రజాపాలన :** మండల కేంద్రమైన నకరికల్లు సావిత్రి బాయి పూలే 190 వేడుకలు నేటి యువత ఎస్సీ ఎస్టీ బిసి ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక మరియు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ నాయకులు షేక్ మౌలాలి మాట్లాడుతూ సంఘ సంస్కర్త భారతదేశంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మహిళల కోసం అహర్నిశలు విద్యను అందించాలని తాపత్రయపడ్డారు మరి ఆ రోజుల్లో జ్యోతిరావు పూలే గారు స్థాపించిన పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా శిక్షణనిచ్చి భారత దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు మహిళలకు సేవలు అందించడం జరిగింది అంతేకాకుండా ప్లేగు వ్యాధి గ్రస్తులకు ఈ రోజుకి రెండు వేలకు మందికి పైగా ఆహారాన్ని ఏర్పాటు చేస్తూ సత్యశోధక్ సమాజ్ సమాజం ను స్థాపించి ఎంతోమంది బడుగు బలహీన మహిళల ఆశాజ్యోతిగా నిలిచారు మరి జ్యోతిరావు పూలే గారి తదనంతరం సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను స్వీకరించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి భారతదేశానికి ఆణిముత్యం గా చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈరోజు మహిళలు బాలికలు చదువుకుంటున్నారు అంటే ఆరోజు సావిత్రిబాయి గారి సావిత్రిబాయ్ పూలే గారు చేపట్టిన కార్యక్రమాలు అని చెప్పుకోవచ్చు మరి ఇ యువత సావిత్రిబాయి పూలే గాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశాన్ని అగ్ర పదాన ఉంచాలని కోరుకుంటూ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోటపాటి వీరాంజనేయులు చల్ల శ్రీనివాస రావు నాగేశ్వరరావు డాక్టర్ శివ పిట్ట మల్ల వెంకటరామయ్య చెట్టు బుజ్జి రే వేళ్ళ శీను మురికిపూడి ఇస్సాకు సుభాని షేక్ బాబు సంగం డైరీ శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు మఖ్దూం సాహెబ్ స్థానిక ఉపాధ్యాయులు ముజీబ్ మరియు జవాజి వెంకటసుబ్బయ్య నాగూర్ తదితరులు పాల్గొన్నారు

## పల్నాడులో టీడీపీ నేత దారుణ హత్య

**గుంటూరు, జనవరి 3 (ప్రజాపాలన) :** పల్నాడులో టీడీపీ నేతను వైసీపీ కార్యకర్తలు అతి దారుణంగా హత్య చేశారు. దాచేపల్లి మండలం పెదగార్లపాడు మాజీ సర్పంచ్ పురంశెట్టి అంకులు హత్యకు గురవడంతో స్థానికంగా సంచలనానికి దారి తీసింది. మాజీ సర్పంచ్ అంకులును వైసీపీ కార్యకర్తలు నరికి చంపారు. దాచేపల్లి సెంటర్‌లో మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మాజీ సర్పంచ్ హత్య ఘట నతో స్థానికులుఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబుపై మండిపడ్డ స్పీకర్ తమ్మినేని

**శ్రీకాకుళం, జనవరి 3 (ప్రజాపాలన) :** టీడీపీ అధినేత చంద్రబాబుపై స్పీకర్ తమ్మినేని సీతారాం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని స్పీకర్ మండిపడ్డారు. అలిపిరి ఘటనతో చంద్రబాబుకు తిరుమల వెంకన్న హెచ్చరిక పంపించాడన్నారు. అయినా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. మతాల మధ్య చిచ్చురేపే నీచ బుద్ధి చంద్రబాబుదన్నారు. రామతీర్థం ఘటనపై దర్యాప్తు జరుగుతోంది..దోషులను శిక్షిస్తామని పేర్కొన్నారు.




# అడ్డతీగలలో ఇళ్ల పట్టాల పంపిణీ

**అడ్డతీగల, జనవరి 3 (ప్రజా పాలన) :** అడ్డతీగలలో డీసీసీబీ చైర్మన్ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశారు. మండలంలోని 843 మందికి పొజిషన్ పత్రాలు, 72 మందికి ప్రభుత్వ స్థల పట్టాలు మంజూరు అయ్యాయి. వారందరికీ ఇవాళ డీసీసీబీ చైర్మన్ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంత బాబు, ధనలక్ష్మి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రతీ హామీని నెరవేర్చారని అన్నారు. ఇల్లు లేని వారికి ఇళ్లు, భూమి లేని వారికి భూమి ఇచ్చి అదుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు, మద్దాల వీర్రాజు, మోహన్, ఎంపీడీవో బాపన్న ధర, తాసిల్దార్ శ్రీనివాస్, వీఆర్వో, వైఎస్సార్సీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 4 జనవరి 2021

# మళ్లీ న్యాయ వివాదం రగిలించిన తీర్పు

ఏది ఎలా వున్నా అమరావతి సమస్యతో సహా అన్ని అంశాలలో ప్రజలకూ రాష్ట్రానికీ న్యాయం జరగాలి. పాక్షిక రాజకీయాలు, తక్షణ ప్రయోజనాలు గాక ప్రజాస్వామ్య హక్కులు, సమ న్యాయం, లౌకికతత్వం, రాజ్యాంగ విలువలు రక్షించబడటం కీలకం. న్యాయ వ్యవస్థ, న్యాయవాద వ్యవస్థ కూడా లోపలి నుంచి బయటి నుంచి తీవ్రమైన ఒత్తిళ్లకు గురవుతున్నదనీ... రాజకీయంగా, సామాజికంగా, మతపరంగా చీలిపోయి స్వతంత్రత కోల్పోతున్నాయని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసఫ్ చేసిన వ్యాఖ్యలు ఇక్కడ గుర్తు చేసుకోవడం అవసరం.

భారత న్యాయ వ్యవస్థ పైన, సుప్రీం కోర్టులోనూ హైకోర్టులలోనూ న్యాయమూర్తుల శైలి పైన తీవ్రమైన మధనం జరుగుతున్న వేళ...ఎ.పి హైకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ రోజు ఒక తీర్పులో చేసిన అసాధారణ, అసందర్భ వ్యాఖ్యలు మరింత వివాదగ్రస్త వాతావరణం సృష్టించాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సహా పలువురిని సుప్రీంకోర్టు రెండవ సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ప్రభావితం చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎ.బాబ్డే కు రాసిన లేఖ అనంతర పరిణామాలు కూడా ఈ తీర్పులో ప్రస్తావనకు రావడమే గాక జస్టిస్ రాకేశ్ స్వయంగా సుప్రీంకోర్టు కొలీజియం మీద, హైకోర్టులో బదిలీల మీద వ్యాఖ్యలు చేయడం భిన్న స్పందనలకు దారితీసింది. ముఖ్యమంత్రి ఈ విధమైన లేఖ రాయడం దేశ చరిత్రలో ఎరుగనిదైనా అందులోని అంశాలపై సిజెఐ చర్య తీసుకోవలసిందేనన్న భావన న్యాయ వర్గాలలో విస్తృతంగా వ్యక్తమైంది. దానికి తగినట్టే బాబ్డే ముఖ్యమంత్రిని తన ఆరోపణలను ఒక అఫిడవిట్ రూపంలో సమర్పించాలని కోరినట్టు, జస్టిస్ రమణ నుంచి, ప్రస్తుతం బదిలీ అయిన హైకోర్టు సి.జె జె.కె.మహేశ్వరి నుంచి కూడా సమాధానాలు కోరినట్టు సమాచారం వచ్చింది. సి.జె మహేశ్వరి విస్తారమైన సమాధానం ఇచ్చారని తెలుస్తుండగా జస్టిస్ రమణ స్పందన ఎలా వుందనేది బయటకు రాలేదు. దీనికి సమాంతరంగా సుప్రీంకోర్టు కొలీజియం చీఫ్ జస్టిస్ మహేశ్వరిని సిక్కిం హైకోర్టుకు బదిలీ చేసి అక్కడి సి.జె అరూప్ కుమార్ గోస్వామిని ఎ.పి కి రప్పించింది. సాధారణ తరహా లోనే జరిగిన ఈ ప్రక్రియ జగన్ లేఖ వల్ల జరిగిందని జస్టిస్ రాకేశ్ కుమార్ తన తీర్పులో ఆరోపించారు. ఈ బదిలీ వల్ల హైకోర్టులో రాజధాని కేసులు ఆలస్యమవుతాయని కూడా పేర్కొన్నారు. జగన్ లేఖ వల్ల తనపై వున్న సిబిఐ కేసులలో అనుచిత లబ్ధి కలుగుతుందని కూడా వ్యాఖ్యానించారు. జస్టిస్ రాకేశ్ కుమార్ ముందున్న కేసుకు ఈ అంశాలకు సంబంధం లేదు. సాంకేతికంగా సంబంధం లేదని ఆయనే తెలిపారు. మరైతే ఈ వ్యాఖ్యలు ఎందుకు చేసినట్టు? ఈ పరిస్థితి ఎలా ఏర్పడినట్టు ?

**రాజ్యాంగ వైఫల్యం-విచారణ, వ్యాఖ్యలు**

'బిల్డ్ ఎ.పి' పేరిట ఎ.పి ప్రభుత్వం తన అధీనంలోని ఆస్తుల అమ్మకానికి నిర్ణయం తీసుకుంది. అందుకు సన్నాహాలు కూడా ప్రారంభించింది. దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలై, జస్టిస్ రాకేశ్ కుమార్-ఉమాదేవి ధర్మాసనం ముందుకు ఆ కేసు వచ్చింది. ఆ సందర్భంలో జస్టిస్ రాకేశ్ కుమార్ రాష్ట్రంలో రాజ్యాంగం విఫలమై ఆర్థిక అత్యయిక పరిస్థితి ఏర్పడిందా? అలా అయితే కేంద్రం జోక్యం చేసుకోవాలని చెప్పాలా? అని వ్యాఖ్యానించినట్టు వార్తలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారి ప్రవీణ్ కుమార్ అభ్యంతరం తెల్పుతూ అనుబంధ పిటిషన్ వేశారు. రాజ్యాంగం విఫలమైందని వ్యాఖ్యానించడం ద్వారా జస్టిస్ రాకేశ్ కుమార్‌కు ముందే దురభిప్రాయం వెలిబుచ్చారు గనక ఈ కేసు విచారణ నుంచి ఆయన తప్పుకోవాలని అందులో కోరారు. తాను అలా అనలేదని, అనని మాటలు తనకు ఆపాదిస్తున్నారని ఆయన చెప్పారు. అసలు పిటిషనర్ల తరపు లాయర్లను అడిగితే వారూ అదే చెప్పారు. తన పదవీ కాలం ముగింపులో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొనవలసి రావడం దురదృష్టకరమంటూ జస్టిస్ రాకేశ్ తీర్పును వాయిదా వేసి ఆఖరి రోజు వెలువరించారు. దీనికి ముందు మరో కేసులో పోలీసులపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ సందర్భంలోనూ రాజ్యాం గం విఫలమైందో లేదో తేలుస్తానని ఆయన విచారణ ప్రారంభించారు. రాజ్యాంగ రీత్యా 356వ అధిక రణం కింద గవర్నర్ నివేదికపై రాష్ట్రపతి మాత్రమే ఆ విధమైన నిర్ణయం తీసుకో గలరు. అందుకే జస్టిస్ రాకేశ్ వ్యాఖ్యలు, విచారణపై తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. కాకపోతే రాజ్యాంగంలో ఒక లొసుగు వుంది. గవర్నర్ నివేదిక ద్వారా గాని మరో విధంగా గాని (అదర్‌వైజ్) రాజ్యాంగం విఫల మైందని భావిస్తే రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవచ్చని రాజ్యాంగం చెబుతుంది. ఈ ఆధారంతోనే 1997లో పాట్నా హైకోర్టు ఒకసారి ఇలాగే చేసినప్పుడు ఇది రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకు భంగకరమని నిపుణలు స్పష్టం చేశారు. అదే రీతిలో ఇప్పుడు జస్టిస్ రాకేశ్ ప్రారంభించిన విచారణ పైన ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లగా స్టే ఇచ్చింది. ఈ చర్య చాలా ఆందోళన కలిగిస్తున్నదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో 'బిల్డ్ ఎ.పి' కేసులో అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్య శ్రీరాం తోనూ జస్టిస్ రాకేశ్‌కు తీవ్ర వాగ్వాదం జరిగి ఆయన వాదనకే రాబోనని దూరముండిపోయారు. అదనపు అడ్వకేట్ జనరల్ పొన్న వోలు సుధాకరరెడ్డి వాదించారు. తను అనని మాటలు తనకు ఆపాదించడం ద్వారా ఐఎఎస్ ప్రవీణ్ కుమార్ కోర్టు ధిక్కా రానికి పాల్పడ్డారని, ఆయనపై క్రిమినల్ చర్యలు ప్రారంభిం చాలని రిజిస్ట్రార్‌ను ఆదేశిస్తూ 55పేజీల సుదీర్ఘ తీర్పునిచ్చారు.

**సమస్త వివాదాలు ఏకరువు**

జస్టిస్ రాకేశ్ కుమార్ తన తీర్పులో ముఖ్యమంత్రి జగన్ పైన, శాసనసభ, సుప్రీంకోర్టు కొలీజియం తదితర అంశాల పైన తీవ్ర విమర్శలు చేశారు. ఇవన్నీ 'బిల్డ్ ఎ.పి' కేసుకు గాని లేక తను ధర్మాసనంలో కొనసాగాలా లేదా అన్న దానికి గాని సంబంధించినవి కావు (ధర్మాసనంలోని జస్టిస్ రమేష్ కోర్టు ధిక్కారం అంశం వరకూ ఏకీభవించారని సమాచారం). సిజెఐ కి ముఖ్యమంత్రి లేఖ బహిరంగంగానే రాసినప్పుడు అది వారిద్దరికి సంబంధించిన అంశం తప్ప హైకోర్టు న్యాయమూర్తికి సంబంధం లేదు. సిజెఐ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని బదిలీ చేయడం లేఖ కారణంగానే అని నిర్ధారించడానికీ అవకాశం లేదు. కొలీజియంపై విమర్శలు గతంలోనూ వున్నాయి గాని ఇక్కడ ఈ సందర్భంలో పారదర్శకత లేదని ఆరోపించడం అంటే అత్యున్నత న్యాయస్థానాన్ని తప్పు పట్టడమే అవుతుంది.

ఎవరి తప్పొప్పులు ఏమైనా హైకోర్టుకు, ప్రభుత్వానికి మధ్య ప్రతిష్టంభననూ వివాద వాతావర ణాన్ని చక్కదిద్దడం అనివార్యం గనక బదిలీ అందుకు దోహదం చేస్తుంది. ఆరోపణలు, సమాధానాలు కొనసాగు తూనే వుంటాయి. వాస్తవానికి ఆ లేఖ రాసిందే హైకోర్టు తీరు పైన గనక వారే వాటిపై వ్యాఖ్యలు చేయడమూ సము చితంగా వుండదు. ఇక శాసనమండలి రద్దు రాజ్యాంగ రీత్యా శాసనసభ నిర్ణయమైనప్పుడు నిబంధనలు పాటించడంలో లోపాలుంటే కొట్టేయవచ్చు గాని రాజకీయ వ్యాఖ్యల వల్ల ప్రయోజనం వుండదు. ముఖ్యమంత్రి జగన్‌ను గురించి ఖైదీ నెంబర్ 6093 అనీ, ఎవరో చెబితే గూగుల్‌లో వెతికి తనపై వున్న 36 కేసుల గురించి తెలుసుకున్నానని తీర్పులో రాయడం మరీ విపరీతం. ఇంతకూ జగన్‌పై కేసులలో శిక్షలు, ముఖ్యమంత్రి మారడం గురించి వినిపించే జోస్యాల మధ్య ఈ న్యాయమూర్తి చెప్పిందే మంటే ఆయనపై ఇంకా అభియోగాల నమోదు జరగనేలేదని! తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా బదిలీ అయ్యారు గనక అవి మరింత ఆలస్యమవు తాయని. అంటే న్యాయస్థానాలు కేసులకు సంబంధించి మీడియాలో కథనాలకు, వాస్తవాలకు ఎంత తేడా వుందో ఇక్కడే తెలుస్తుంది. ఎవరిపై వున్న ఏ కేసులైనా న్యాయ సూత్రాల ప్రకారం సత్వరం పరిష్కారం కావాలనే కోరుకుంటాము. ఎ.పి, తెలంగాణ సి.జెల బదిలీల వల్ల రాజధాని కేసులు, సిబిఐ ఆలస్యం కావచ్చు గాని తర్వాత కూడా హైకోర్టు వ్యవస్థ న్యాయ ప్రక్రియ మారేవి కావు. కనుక అదేదో తప్పు జరిగిపోతుందన్నట్టు, అది కూడా ఒక న్యాయమూర్తి చెప్పడానికి అవకాశం లేదు. జస్టిస్ రాకేశ్ కుమార్ యాభై అయిదు పేజీల తీర్పులో ఇలాంటి పొంతన లేని విషయాలు చాలా వున్నాయి. జస్టిస్ రాకేశ్ తోటి న్యాయమూర్తుల పైన తీవ్ర ఆరోపణలు చేసి హుటాహుటిన శిక్షణా చర్య తరహాలో ఎ.పి కి బదిలీ అయ్యారు. వీటిని వ్యక్తిగతంగానో, రాజకీయంగానో గాక రాజ్యాంగ పరంగానూ న్యాయసూత్రాల రీత్యానూ మాత్రమే చూడవలసి వుంటుంది.

**వేగంగా సరైన న్యాయం**

మొత్తంపైన చెప్పాలంటే హైకోర్టును టిడిపి, వైసిపి రాజ కీయ వివాదాలకు ఒక వేదిక లాగా చిత్రిస్తూ దాని ఆదేశాలు, తీర్పులకు కూడా మీడియాలో అతిగా కథనాలు ఇవ్వడం వల్ల, ముఖ్య నేతలే మాట్లాడటం వల్ల అవాంఛనీయ పరిస్థితి ఏర్పడింది. అమరావతి ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై దర్యాప్తు, మాజీ ఎ.జి కి సంబంధించిన ఎఫ్ఐఆర్ ప్రచురణ వంటి ఆదేశాలతో ఇది పరాకాష్టకు చేరింది.

మరోవంక తాము చేసేవన్నీ సరైనవైనట్టు, కోర్టు తీర్పులన్నీ తప్పులైనట్టు వైసిపి దాడి చేసింది. ఇది మీడియా, సోషల్ మీడియాల లోనూ దుమారం రేపింది. అమరావతిపై రైతుల పిటిషన్లు, హెబియస్ కార్పస్ పిటిషన్లు, ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు, తెలుగు మీడియంకు స్వస్తి వంటి అంశాలలో కోర్టులు చెప్పినవన్నీ తప్పు కాదు. 'బిల్డ్ ఎ.పి' పేరిట 'సెల్ ఎ.పి' అంటూ స్థలాలు బేరానికి పెట్టడం కూడా సరికాదు. ఆ అంశం తేల్చే బదులు ఈ కేసు ఎక్కడికో వెళ్లిపోయింది గనకే ఇంత వివాదం ఏర్పడింది. ఈ సమయంలోనే ముఖ్య మంత్రి హోదాలో తిరుమల వెళ్లినప్పు డు జగన్ డిక్లరేషన్ ఇవ్వనవసరం లేదనిపై తీర్పు వచ్చిన రోజునే జస్టిస్ దేవానంద్ మరో మంచి తీర్పునిచ్చారు. స్థానిక ఎన్నికలపై కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్వయంగా చెప్పింది, ఇంతకుముందే చెప్పినట్టు రాజ్యాంగ వైఫల్యం విచారణ పైనా స్టే ఇచ్చింది. ఎఫ్ఐఆర్ ప్రచురణ ను నిలిపేసే తొక్కివేత ఉత్తర్వులను నిలుపు చేసింది. ఇలాంటి ఉదాహర ణలు ఇంకా వున్నాయి. కాని సుప్రీం కోర్టు లోనూ రాష్ట్రానికి ఎదురుదెబ్బ తగిలిన సందర్భాలు చాలా వున్నాయి. గతంలోనే ఈ శీర్షికలో రాసినట్టు న్యాయపరమైన అంశాలను న్యాయస్థానాలలో మాత్రమే పరిష్కరించుకోవలసి వుంటుంది. ఇప్పుడు ఈ తాజా తీర్పు వివాదం పైనా ఎలాగూ సుప్రీం కోర్టుకు వెళతామని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ప్రకటించారు గనక అక్కడే తేల్చుకోవలసి వుంటుంది. స్వభావం వేరైనా దేశంలో న్యాయ వ్యవస్థలో వస్తున్న కుదుపులకూ ఎ.పి లో పరిణామాలకు సంబంధం లేదని చెప్పలేము. అయితే ఇక్కడ ముఖ్యమంత్రి స్వయంగా లేఖ రాశారు గనక, దానిపై ప్రధాన న్యాయమూర్తి చర్యలు ప్రారంభించారు గనక త్వరితంగా ఒక ముగింపునిస్తారని ఆశించాలి. ఏది ఎలా వున్నా అమరావతి సమస్యతో సహా అన్ని అంశాలలో ప్రజలకూ రాష్ట్రానికీ న్యాయం జరగాలి. పాక్షిక రాజకీయాలు, తక్షణ ప్రయోజనాలు గాక ప్రజాస్వామ్య హక్కులు, సమ న్యాయం, లౌకికతత్వం, రాజ్యాంగ విలువలు రక్షించబడటం కీలకం. న్యాయ వ్యవస్థ, న్యాయవాద వ్యవస్థ కూడా లోపలి నుంచి బయటి నుంచి తీవ్రమైన ఒత్తిళ్లకు గురవుతున్నదనీ... రాజకీయంగా, సామాజికంగా, మతపరంగా చీలిపోయి స్వతంత్రత కోల్పోతున్నాయని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసఫ్ చేసిన వ్యాఖ్యలు ఇక్కడ గుర్తు చేసుకోవడం అవసరం.

# ప్రతి గింజా కొంటామన్నారే... మరిచారా..!

తాను ప్రకటించిన మద్దతు ధరపై రాష్ట్ర ప్రభుత్వాలు బోనస్ ఇవ్వకూడదని మోడీ ప్రభుత్వం ఆంక్ష విధించినా ... కేరళ వామపక్ష ప్రభుత్వం రూ.1000 బోనస్ ఇచ్చి క్వింటాల్ రూ.2668కు ధాన్యం సేకరిస్తున్నది. కేరళ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం న్యాయమైన ధర చెల్లిస్తుండగా బిజెపి, వైసిపి తదితర ప్రభుత్వాలు రైతుకు ఎందుకు ఇవ్వలేవు ? రైతులు పాలకులను ఈ ప్రశ్న అడగాలి.

ధాన్యం తయారై ఇరవై ఐదు రోజులు దాటింది. అంతకు ముందే తమ ప్రభుత్వం ప్రతి గింజా కొంటుందని గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ప్రకటన చేసేశారు. కానీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మాత్రం కొనడం లేదు. కొనకుండానే కొంటున్నట్లు రికార్డులు సృష్టించారు.

కొన్ని చోట్ల (ఉదాహరణకు దుగ్గిరాలలో) 75 కిలోలు రూ.1000కు కొంటున్నారు. అంటే కిలోకి రూ.13.33 మాత్రమే చెల్లిస్తున్నారు. కనీస మద్దతు ధర ప్రకారం కిలోకి రూ.16.68 చెల్లించాలి. ఈ లెక్కన 100 కిలోల్లో రూ.335 నష్టపోతున్నారు. రైతును ఎంతలా దోచేస్తున్నారో చూడండి. అదే రైతు సంఘాలు, సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు గట్టిగా పోరాడిన చోట ప్రభుత్వ మద్దతు ధర చెల్లిస్తున్నారు. ఉదాహరణకు విజయనగరం జిల్లా అంటిపేటలో రైతు సంఘం పోరాటంతో ప్రభుత్వ అధికారి, మండల తహశీల్దార్ కదిలి వచ్చి కింటాల్ రూ.16.68కి కొనిపించక తప్పలేదు. ప్రభుత్వ మద్దతు ధర, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు వున్నాయి గనుక పోరాడి అమలు చేయించగలుగుతున్నాం. రేపు మోడీ వ్యవసాయ చట్టాలు అమలు లోకి వస్తే కనీస మద్దతు ధర వుండదు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు వుండవు. అపుడు రైతును వ్యాపారులు బతకనిస్తారా?

మిల్లుల్లో పేరుకుపోయిన ధాన్యం దిబ్బలు కొనుగోలు కేంద్రాల్లో కొనకపోయినా రైస్ మిల్లుల్లో ధాన్యం బస్తాల దిబ్బలు వున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రైతుకు వేరే మార్గం కనిపించక ఎంతో కొంతకు దళారులకు అమ్ముకుంటున్నారు. దారుణంగా నష్టపోతున్నారు. ఈ దళారులు బియ్యం మిల్లుల మనుషులే. దళారుల ద్వారా తక్కువకు కొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ కనీస మద్దతు ధరకు కొన్నట్లు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి కనీస మద్దతు ధర కొట్టేసి రైతుకు తక్కువ ఇస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతును దోచేస్తున్నారు. ఇటు రైతును, అటు ప్రభుత్వాన్ని మోసం చేసి రైతు నోట్లో మట్టి కొడుతున్నారు.

**వ్యవసాయచట్టాలు రైతునుబతకనిస్తాయా?**

రైతు కొద్ది రోజులు కూడా పంటను నిలబెట్టుకోవడానికి అవకాశం లేక, ధర వచ్చేంత వరకు ఆగలేక ఎంతో కొంతకు అమ్ముకోవడం వాస్తవం. కాగా రైతు ఎంతైనా నిల్వ చేసుకుని, ఎక్కడైనా, ఎంతకైనా అమ్ముకోవచ్చని మోడీ చేసిన చట్టం రైతుకు ఉపయోగపడుతుందా? రైతులు ఎవరికైనా, ఎక్కడైనా, ఎంతకైనా అమ్ముకునే విధంగా చట్టం చేసి...ప్రభుత్వ ఆంక్షల నుండి రైతును విముక్తి చేశానని మోడీ అనడం ఎంత ఫార్సో ధాన్యం మార్కెట్‌ను పరిశీలిస్తే తేలిగ్గా అర్థమైపోతుంది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించినా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక రైతుకు న్యాయమైన ధర రావడం లేదు. మద్దతు ధరే లేకపోతే రైతును వ్యాపారులు బతకనిస్తారా? మోడీ చేసిన వ్యవసాయ చట్టాలు రైతును ఉరేయవా?



**చెప్పిందొకటి చేసేది మరొకటి**

స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం రైతు పంటపై పెట్టిన పెట్టుబడికి రైతు కుటుంబ శ్రమ, మరో 50 శాతం కలిపి ఆ మొత్తం రైతుకు దక్కేలా కనీస మద్దతు ధర నిర్ణయించాలి. ధర వచ్చేంత వరకు రైతు పంట నిల్వ చేసుకునేందుకు శీతల గిడ్డంగులు, గోదాములు నిర్మించి రైతుకు అందుబాటులో వుంచాలని చెప్పింది. ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను విస్తృతపర్చాలని చెప్పింది. రైతుకు ప్రభుత్వం పెట్టుబడి సదుపాయం కల్పించాలని చెప్పింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేస్తానని మోడీ రైతుకు వాగ్దానం చేసి గద్దెనెక్కారు. ఇపుడు అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవసాయ చట్టాలు చేసి రైతును కార్పొరేట్ రాబందులకు ఆహారం చేస్తున్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం నిర్ణయిస్తే ధాన్యానికి క్వింటాలుకు రూ.2668 కనీస మద్దతు ధర చెల్లించాలి. కానీ మోడీ ప్రభుత్వం క్వింటాలుకు రూ.1868 మాత్రమే కనీస మద్దతు ధర ప్రకటించింది. అంటే ఒక క్వింటాలుకు రూ.1000 తగ్గించి రైతుకు ద్రోహం చేసింది. తాను ప్రకటించిన మద్దతు ధరపై రాష్ట్ర ప్రభుత్వాలు బోనస్ ఇవ్వకూడదని మోడీ ప్రభుత్వం ఆంక్ష విధించింది. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కూడా కొనకుండా రైతును మరింత నష్టానికి గురిచేస్తున్నది. మోడీ, జగన్ చెప్పిన ధరల స్థిరీకరణ నిధి ఏమైపోయిందో మరి.

**ఎమ్మెల్యేలు, ఎంపీ లే రైస్ మిల్లర్లు**

తాను ప్రకటించిన మద్దతు ధరపై రాష్ట్ర ప్రభుత్వాలు బోనస్ ఇవ్వకూడదని మోడీ ప్రభుత్వం ఆంక్ష విధించినా... కేరళ వామపక్ష ప్రభుత్వం రూ.1000 బోనస్ ఇచ్చి క్వింటాల్ రూ.2668కు ధాన్యం సేకరిస్తున్నది. కేరళ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం న్యాయమైన ధర చెల్లిస్తుండగా బిజెపి, వైసిపి తదితర ప్రభుత్వాలు రైతుకు ఎందుకు ఇవ్వలేవు? రైతులు పాలకులను ఈ ప్రశ్న అడగాలి. బిజెపి, వైసిపి, టిడిపి తదితర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎం.పి లు, మంత్రుల్లో ఏదో కొద్ది మంది మినహా అందరూ రైస్ మిల్లర్లే. లేదా వారి బంధు మిత్రులే మిల్లర్లు. అందువలనే ప్రతి చిల్లర విషయంపై రోజూ గంటలు గంటలు జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే చంద్రబాబు ఎందుకు ధాన్యం సేకరించడం లేదని ప్రశ్నించడం లేదు. మిల్లర్లలో టిడిపి కి చెందిన నాయకులు ఉండడమే అసలు రహస్యం. అదే సిపిఎం, వామపక్ష పార్టీల్లో రైస్ మిల్లర్లు ఎమ్మెల్యే, ఎంపీలుగా లేరు. కేరళలో రైతుకు న్యాయం జరగడానికి, ఇక్కడ రైతుకు ద్రోహం జరగడానికి అది కూడా ఒక కారణం.

ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వంపై ఒత్తిడి ఇపుడు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రాష్ట్రంలో రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు వున్న చోట పోరాడి అమలు చేయిస్తున్నాయి. అవి లేని చోట మిల్లర్ల ఇష్టారాజ్యం సాగుతున్నది. మోడీ మూడు వ్యవసాయ చట్టాలు అమలు చేస్తే ఇక రైతు, రైతు సంఘం, వామపక్ష పార్టీలు అడిగేదానికి కూడా లేదు. వ్యవసాయం, వ్యవసాయ మార్కెట్...దేశ విదేశీ కార్పొరేట్ల పరం చేయాలంటే...రైతును సర్వనాశనం చేయాలి. అదే బిజెపి మూడు వ్యవసాయ చట్టాల లక్ష్యం. అందుకు టిడిపి, వైసిపి పార్టీల మద్దతు ఇవ్వడం మహా దారుణం. మోడీ చట్టాలను నోటితో చెప్పకుండా జగన్ మోహన్ రెడ్డి ఆచరిస్తున్నారు. అందువలనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు నటిస్తున్నారు తప్ప ధాన్యం కొనడం లేదు. రైతులు ఎక్కడికక్కడ ఐక్యమై ధాన్యం కొంటావా? లేదా? అని జగన్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కొనిపించాలి.

**పోరాడి రైతుగా మిగలాలి**

మరో వైపు మోడీ వ్యవసాయ చట్టాల రద్దుకై ఢిల్లీలో వీరోచితంగా పోరాడుతున్న రైతులతో కలిసి పోరాడి రైతుగా మిగలడమా? లేక పోరాడకుండా వ్యాపారుల వలలో చిక్కి గిలగిలా కొట్టుకు చావడమా? ఈ రెండే మార్గాలు రైతు ముందు ఉన్నాయి. మోడీ వ్యవసాయ చట్టాలను తిప్పికొట్టి రైతుగా గౌరవంగా జీవించడం ఉత్తమ మార్గం. ఢిల్లీలో పోరాడుతున్న రైతులతో కలిసి ఉద్యమించడమే సరైన మార్గం. రైతులు తొలి విజయం సాధించారు. విద్యుత్ చట్టంలో సవరణలకు మోడీ ప్రభుత్వం దిగి వచ్చింది. దేశమంతా రైతుల పోరాటానికి మద్దతు వస్తున్నందున మోడీ ప్రభుత్వం దిగిరాక తప్పదు.

# రైతు గర్జనకు ఏర్పాట్లు ముమ్మరం



**అమరావతి, జనవరి 3 (ప్రజాపాలన) :** కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఎముకలు కొరికే చలిలో కుటుంబాలతో సహా ఆందోళన చేస్తున్న అన్నదాతలకు మద్దతుగా ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం చేపట్టనున్న రైతు గర్జనకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. విజయవాడ గుణదల పడవల రేవు సెంటర్ నుంచి ట్రాక్టర్లు, బైక్‌లు, ఇతర వాహనాలతో రైతులు, వారికి మద్దతుగా వివిధ సంఘాల ఆధ్వర్యాన ర్యాలీ చేపట్టనున్నారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు, రైతు సంఘాల జెండాలతో బిఆర్‌టిఎస్ రోడ్డు అలంకరించారు. రైతు గర్జనకు సిపిఎం రాష్ట్ర కమిటీ మద్దతు తెలిపింది. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులను కోరింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి మధు ప్రకటన విడుదల చేశారు. ర్యాలీకి మద్దతు తెలుపుతూ సిపిఐ రాష్ట్ర సమితి ప్రకటన విడుదల చేసింది.

# బట్టలు, స్వీట్స్ అండ్ బేకరీ షాప్‌లో దొంగల బీభత్సం



**నందిగామ, జనవరి 3 (ప్రజాపాలన) :** నందిగామ పట్టణంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మండల పరిషత్ కాంప్లెక్స్‌లోని బట్టలు, స్వీట్స్ అండ్ బేకరీ దుకాణాలలో దొంగలు తాళాలు పగల గొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. సేకరించిన సమాచారం మేరకు.. శివ రామ్ స్వీట్స్ అండ్ బేకరీ షాప్‌లో దొంగలు తాళాలు పగలగొట్టేందుకు ప్రయత్నించగా విఫలం కావడంతో బయట ఉన్న సిసి కెమెరాలు పగలగొట్టారు. పక్కనేనున్న ఐటివరం గ్రామానికి చెందిన బీసం లక్ష్మీనారాయణ లక్ష్మి సాయి కట్ పీసెస్ బట్టల దుకాణం తాళాలు పగలగొట్టి షాప్‌లోని సుమారు రూ.7 వేల విలువైన బట్టలు చోరీ చేశాడు. సమాచారం తెలుసుకున్న నందిగామ సీఐ కనకారావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుల నుండి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాపార సంస్థల యాజమాన్యం వారి వారి దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# గడువులోగా వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ పూర్తి చేయాలి



**గుంటూరు, జనవరి 3 (ప్రజాపాలన) :** నిర్దేశిత గడువులోగా జిందాల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాల్సిందేనని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్, నగర కమిషనర్ చల్లా అనురాధతో కలిసి నాయుడుపేటలో నిర్మాణంలో ఉన్న జిందాల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, కెవిపి కాలనీలోని జిఎంసి ఆధ్వర్యంలోని ప్లాస్టిక్ నుండి ఆయిల్ తయారీ ప్లాంట్లను ఆదివారం పరిశీలించారు. ముందుగా జిందాల్ ప్రాజెక్ట్‌ను పరిశీలించి, ప్రాజెక్ట్ వివరాలు తెలుసుకొని, ఇప్పటి వరకూ జరిగిన పని పెండింగ్ అంశాలను సమీక్షించారు. జిందాల్ ప్రాజెక్ట్ పూర్తయితే చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాల నుండి ఆయిల్ తయారు చేసే ప్లాంట్‌ను పరిశీలించి ప్లాంట్ నిర్వహణ, దాని నుండి వస్తున్న ఆయిల్ ఉత్పత్తి, వినియోగిస్తున్న ప్లాస్టిక్, నిర్వహణ ఖర్చుల వివరాలను తెలుసుకున్నారు. నిల్వ చేసే ఆయిల్ ట్యాంకులను బహిరంగంగా కాకుండా భూమిలో ఉంచాలని ఆదేశించారు. ప్లాంట్ నిర్వహణ వల్ల ఇటీవల ప్రతిష్టాత్మక స్కోచ్ ప్లాటినం అవార్డ్ రావడం పట్ల కమిషనర్‌ను, అధికారుల్ని అభినందించారు. కార్యక్రమంలో స్పెషల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రామ్మోహన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి సంపత్, చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ ప్రభాకర్, జిఎంసి ఎస్ఇ రవికృష్ణరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు మంజూరు

**ఆలమూరు, జనవరి 3 (ప్రజాపాలన) :** వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేసి, పంపిణీ చేస్తున్నామని వైసిపి సీనియర్ నాయకులు కోణాల పేరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మూలస్థానం అగ్రహారంలో నూతనంగా మంజూరైన 30 మంది లబ్ధిదారులకు కార్యదర్శి యు.రేణుకతో కలిసి ఆయన ఆదివారం పింఛన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వారంతా స్థానిక సచివాలయంలో సంప్రదించి, సంబంధిత జిరాక్స్‌లను సిబ్బందికి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు తోట కొండయ్య, కొడవటి శ్రీను, విజయకుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్నపేటలో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు



**విస్సన్నపేట, జనవరి 3 (ప్రజాపాలన) :** సావిత్రి బాయి పూలే 190వ జయంతి వేడుకలు విస్సన్నపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విస్సన్నపేట బస్ స్టాండ్ నుండి ప్రభుత్వ హాస్పటల్‌లో, వృద్ధాశ్రమం లో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కోచింగ్ సెంటర్ నందు సావిత్రిబా యి పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు వ్యవహరించారు. అనంతరం సావిత్రిబాయి పూలే గురించి కొనియాడారు. యుగానికి ఆదర్శమూర్తి నేటి ఆధునిక మహిళా చైతన్యానికి నిత్య చైతన్య మూర్తిగా నేటికీ కొనియాడబడుతున్న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మించిన పుణ్యదినం నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్ హరి శంకర్, దళిత ఐక్యవేదిక కన్వీనర్ మేకల జ్ఞాన రత్నం, సూరి రాజ్ మాస్టర్, ధనరాజ్ మాస్టర్, పూలే అంబేద్కర్ కాన్షీరామ్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు లక్కీపోగు పురుషోత్తం, రాజ్ కుమార్ మాస్టర్, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పల్లె పామ్ లక్ష్మయ్య, కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్, సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, కలగర మాజీ సర్పంచ్ కె.తిరుపతిరావు, ఎలిశాల నాగేశ్వరరావు మాస్టర్, మల్లాది వీరయ్య, బోట్ల శివ సత్యనారాయణ, తిరుమల శ్రీనివాస రావు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో భారీ వాహనర్యాలీ



**పిడుగురాళ్ల, జనవరి 3 (ప్రజాపాలన) :** ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల్లో మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తున్న రైతులకు సంఘీభావంగా పిడుగురాళ్ళ పట్టణంలో ఆదివారం ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో మార్కెట్ యార్డు కార్యాలయం నుండి బయలుదేరి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేశారు. ర్యాలీలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ కూలీలు, ప్రజాసంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం పశ్చిమ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గద్దె చలమయ్య మాట్లాడుతూ నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పశ్చిమ గుంటూరు జిల్లా కార్యదర్శులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, సిఐటియు పశ్చిమ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్.ఆంజనేయనాయక్, ప్రజా సంఘాల నాయకులు డి.కొండలు, ఎన్.రాజు, కె.నవజ్యోతి, గఫార్, ముస్తఫా మాట్లాడుతూ స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధరలు అమలు చేయాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తేవాలని, కార్మిక చట్ట సవరణలను వెనక్కు తీసుకోవాలని, రాష్ట్రాల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు టి.సుబ్బయ్య, జి.కోటేశ్వరరావు, కె.సాంబయ్య, ఆంజనేయరాజు, జి.భిక్షాలు, డి.భూలక్ష్మీ, డి.వెంకటేశ్వర్లు, వై.శీను, ఆర్.రాజు, సామేలు, ఏసు, కోటిరెడి, టి.శ్రీనివాస్, బి.వెంకటేశ్వర్లు, విజయసారథి, జమాల్ మస్తాన్, వంశీ, సాయి, హర్ష, శాంతమణి, హజ్రా, సీతారామయ్య, ప్రసాద్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# 50 పడకల భవనానికి శంకుస్థాపన



**మాచర్ల, జనవరి 3 (ప్రజాపాలన) :** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రూ.3 కోట్లతో నిర్మించే 50 పడకల భవనానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న ఆరోగ్య సమయ్య వచ్చినా మాచర్ల నియోజక వర్గ ప్రజలంతా నర్సారావుపేట లేదా గుంటూరుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక మీదట ఆ అవసరం ఉందని చెప్పారు. మాచర్లలో త్వరలోనే 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నూతన ఆశా వర్కర్లకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రంగారావు, తహశీల్దార్ చినవెంకయ్య, ఆస్పత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ రామకోటయ్య, కమిషనర్ గిరిష్‌కుమార్, గురుబ్రహ్మం, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కె.కోటయ్య, వైపిసి నాయకులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి జయంతి జరుపుకోవడం గర్వంగా ఉంది : వ్య.కా. సంఘం




**దేవరాపల్లి, జనవరి 3 (ప్రజాపాలన) :** స్త్రీ విద్య కోసం అహర్నిశలు శ్రమించిన తొలి మహిళా సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా దేవరాపల్లిలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, గిరిజన సంఘం జిల్లా నాయకులు సిహెచ్.రాజు మాట్లాడారు. సావిత్రి బాయి పూలే ఉపాధ్యాయురాలుగా.. సాంఘు సంస్కర్త పూలే 190 జయంతిని జరుపుకోటం గర్వంగా ఉందని తెలిపారు. తొమ్మిదేళ్ల వయస్సున జ్యోతిరావు పూలేను వివాహమాడి నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువుగా విద్యాజ్ఞానం నేర్పి సామాజిక పాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని అన్నారు. 1847 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికల కోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారని అన్నారు. పాఠశాల నడపటం అప్పటి పెత్తందారీ వర్గాలకు నచ్చలేదని, దీంతో సావిత్రి బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారని, పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారని గుర్తు చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేదని, ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా తన విధిని తాను నిర్వహించానని చెప్పుకొచ్చారని అన్నారు. పట్టువీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయని తెలిపారు.

# అంధునికి సాయం



**పాలకొల్లు, జనవరి 3 (ప్రజాపాలన) :** ప్రమాదంలో రెండు కళ్లను కోల్పోయిన వైసిపి నేత కడలి బాలకృష్ణ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో డిసిఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ రూ.పదివేలు ఆర్థికసాయం అందించారు. బాలకృష్ణ పరిస్థితిని తెలుసుకున్న తాతాజీ గుంపర్రు పంచాయతీ కుమ్మరిపాలెంలోని బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయం చేశారు. నూరు శాతం అంధత్వం కలిగి ఉన్నప్పటికీ అతనికి నెలకు రూ.మూడు వేలు పింఛను ఇవ్వడంపై తాతాజీ స్పందించి యలమంచిలి ఇన్‌ఛార్జి ఎంపిడిఓ వైభావతితో మాట్లాడి వచ్చే నెల నుండి రూ.ఐదు వేలు పింఛను అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీర ఉమాశంకర్, గంటా నరేష్, దివి నరసింహారావు, బండి రమేష్, పాలపర్తి కృపానాథ్ , పెచ్చెట్టి కృష్ణాజీ ఉన్నారు.

# పేదలకు సాయపడాలి

**చింతలపూడి, జనవరి 3 (ప్రజాపాలన) :** ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చేసే గుణం కలిగి ఉండాలని టిడిపి సీనియర్ నాయకులు అప్పారావు అన్నారు. స్థానిక వెలమపేటలో అనారోగ్యంతో భాధపడుతున్న ఎం.సత్యనారాయణ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం నెలకు రూ.మూడు వేలు చొప్పున ఏడాదిపాటు మిషన్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత సోంగా రోషన్ కుమార్ అందజేస్తున్నట్లు ఆ టిమ్ సభ్యులు అధివారం తెలిపారు. అనంతరం టిమ్ సభ్యులు మాట్లాడుతూ వైద్యానికి ఇబ్బందిగా ఉందని, మిషన్ హెూప్ స్వచ్ఛంద సేవాసంస్థ దృష్టికి వచ్చిన వెంటనే వారికి సహాయం చేయమని సోంగా రోషన్ కుమార్ తమ టిమ్ సభ్యులను పంపించారన్నారు. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలకు, కరోనా సమయంలో సహాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్, ప్రకాష్, ప్రసాద్, జోజి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# 'జగనన్న తోడు' ఐడిలు అందజేత

**ఆలమూరు, జనవరి 3 (ప్రజాపాలన) :** మండలంలోని చెముడులంకలో 'జగనన్న తోడు' లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అందజేశారు. గ్రామంలో ఆరుగురుకు గాను ముందుగా దొండపాటి శ్రీరాములు, మగాపు ధర్మరాజు, శెట్టి శ్రీరాములు, గాదంశెట్టి దుర్గా, దూలం మణికంఠ, దొండపాటి సుబ్రహ్మణ్యం అర్హత పొందారు. మండలంలో ఈ సంక్షేమ పథకానికి అధిక సంఖ్యలో లబ్ధిదారులు ఉండడంతో విడతలవారీగా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులు ఎవరు అధైర్య పడొద్దని, సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బి.వీర వెంకటరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, వైసీపీ సీనియర్ నేతలు అడబాల వీర్రాజు, దొండపాటి చంటి, మోటూరి సురేష్, దొండపాటి శ్రీను, పాలూరి పెద్దకాపు, పామర్తి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.





చదువుల మహిళా విద్య ప్రదాత, క్రాంతి జ్యోతి ఆధునిక విప్లవ యోధురాలు సావిత్రిబాయి పూలే 190. జయంతి.వేడుకలు భాగంగా అంబేద్కర్ భవన్ విశాఖపట్నం లో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖపట్నం బీఎస్పీ జిల్లా కమిటీ సావిత్రి బాయి జయంతి ఘనంగా జరిపారు

ప్రజాపాలన - విశాఖపట్నం

# సావిత్రి భాయి పూలె జీవితం నేటి తరాలకు ఆదర్శం : సూరేపల్లి సుజాత







(మొదటిపేజీ తరువాయి)

చిన్నప్పుడు తండ్రి చాటున , తరువాత భర్త చాటున ఆ తరువాత కొడుకు చాటున ఉండాలని కాదని , స్త్రీ స్వయం ప్రకాషిత శక్తిగా ఎదిగాలని అందుకు నిదర్శనం సావిత్రి భాయి పూలె జీవితం అన్నారు . ఒక కుటుంబాన్ని సరైన దారిలో నడిపే మహిళ సమాజాన్ని కూడా నడపగలదని ఆనాడే సావిత్రి భాయి పూలె చూపించిందన్నారు . ఏ మహనీయుల చరిత్రలు చూసిన భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలన్నారు . అవి నేటి పిల్లలకు అందుబాటులో ఉంచాలన్నారు . భర్తకి అంత్యక్రియలు చేసిన తొలి మహిళగా సావిత్రి భాయి పూలె చరిత్రకెక్కిందన్నారు . నేడు ఆడపిల్లలను ఉచితంగా చదువునిచ్చి తమ కాళ్లపై తామే నిలుచునే శక్తి నివ్వాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు . విద్య విజ్ఞతని ఇవ్వాలన్నారు . నేటి సమాజానికి స్ఫూర్తి నిచ్చే సావిత్రి భాయి పూలె లాంటి వారే మన రోల్ మోడల్ అన్నారు . స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని దశాబ్దాలుగా పోరాడుతున్న అంబెద్కర్ రాజనీతి మూవెంట్ నాయకులకు అభినందనలు తెలిపుతూ అందరూ అండగా నిలవాలన్నారు . నేటి మీడియా బహుజనులకు వారి సమస్యలకు తగిన ప్రాధాన్యత కల్పించడంలో విఫలం అయిందన్నారు . మాస్టర్ కీ టి వి బహుజనుల కొరకై ఏర్పడిన ఛానల్ అన్నారు . కుటుంబాన్ని చక్కదిద్దే తల్లికి కుటుంబం మాత్రమే కాదు సమాజాన్ని అభివృద్ధి చేసే శక్తి ఉందన్నారు . సావిత్రి భాయి పూలె మహిళా సాధికారతకు పోరాడిన మొదటి మహిళ అన్నారు . చరిత్రలో బహుజనులకై , స్త్రీలకై పోరాడిన మహనీయ మహిళలకు తగిన గుర్తింపు దక్కలేదన్నారు . మహిళా సాధికారతకు పోరాడే ప్రతీ మహిళకు అండగా మాస్టర్ కీ టి వి ఉంటుందన్నారు . బహుజనులకు రాజ్యాధికారం దక్కనంత కాలం బహుజనాభివృద్ధి జరగదన్నారు . సావిత్రి భాయి పూలె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని మాస్టర్ కీ తరపున డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో అతిధులుగా మనీషా , నసీమా ,మిల్లేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు .









# నేటి 6016ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఆద్యంతం అద్భుతః





- తరలివచ్చిన జన సముద్రం -2 కిలోమీటర్ల మేర ఇసుక వేస్తే రాలనంత జనం
- జగన్నామస్మరణతో "థాంక్యూ సీఎం & గోపిరెడ్డి సర్" స్లొగన్స్ తో దద్దరిల్లిన సభాప్రాంగణం.
- ఆనందోత్సాహాల్లో అక్కచెల్లెమ్మలు
- చెట్టును చూసి ఎదుగుదలను, భూమిని చూసి ఓర్పును, చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకోవాలి.. కానీ వీటన్నిటిని మన నాయకుడు జగన్మోహన్ రెడ్డిలో మనం చూడొచ్చు : ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- అది పాత నరసరావుపేట అయితే మేము నిర్మించేది కొత్త నరసరావుపేట.- ఎమ్మెల్యే గోపిరెడ్డి.
- నరసరావుపేట కు మరో శివరాత్రిలా ఉంది ఈ జనసందోహం.
- ఇంతటి మహత్తర కార్యక్రమానికి భూములిచ్చిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్య అతిధులచే సన్మానం.
- కార్యక్రమానంతరం నేడు ఏ నోట విన్నా ఒకే మాట "గోపిరెడ్డి అసాధ్యుడు".
- ప్రియతమ నేతను భారీ గజమాలతో సత్కరించిన అభిమానులు.
- కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గృహ నిర్మాణ శాఖామంత్రి చేరుకువాడ రంగనాథ రాజు తదితరులు

**నరసరావుపేట. ప్రజాపాలన :** రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు కనీవినీ ఎరుగని రీతిలో 30.75లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో అదే స్థాయిలో గత వారం రోజులుగా నరసరావుపేట నియోజకవర్గ పరిధి లోని అన్ని గ్రామాల్లో శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిహొ ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాలు జరుగుతూ వస్తున్నాయి. కానీ నరసరవుపేట పట్టణానికి సంబంధించి 6016 ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నేడు ఒక మహాయజ్ఞంలా జరిగింది. నరసరావుపేట లో రెండో శివరాత్రి జరిగినట్టు, జన సంద్రం హొరెత్తింది. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 25 క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి రోజున ప్రారంభమైన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ మహాయజ్ఞం ఒక పండగలా కొనసాగుతుంది.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుచూపుతో కరోనా వైరస్ ను కట్టడి చేసిన విధంగానే ఇళ్ల స్థలాలు కేటాయింపు గృహాల నిర్మాణం సంబంధించిన కమిటీలను వేసిహొ నాణ్యమైన గృహోపకరణాల ద్వారా ఇల్లు నిర్మించి అక్కచెల్లెమ్మలకు అందించనున్నారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిన్న జరిగిన ముఖ్యమంత్రుల వీడియో కాన్ఫరెన్స్ నందు ఇళ్ల పట్టాల పథకానికి ప్రశంసలు కురిపిస్తూ చప్పట్లతో ముఖ్యమంత్రి గాని అభినందించారు. 68,361 ఎకరాల్లో 30.75లక్షల ఇళ్ల స్థలాల ఫ్లాట్‌లను ఏర్పాటు చేశారు. 50,940 కోట్ల విలువగల ఇళ్ల నిర్మాణం రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశలో 15.80 లక్షల గృహాల నిర్మాణం. అక్కాచెల్లెళ్లకు పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు కేటాయింపు.తొలి దశలో 15.6 లక్షల ఇళ్ల నిర్మాణానికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం. 2.62 లక్షలటిడ్కో ఇళ్లకు సేల్ అగ్రిమెంట్లు ఇవ్వనున్న ప్రభుత్వం.

3,805 కోట్ల రూపాయలతో ఒక్కొక్క ఇంటిని 300 చదరపు అడుగులలో 1,43,600 లబ్ధిదారులకు ?1 రూపాయికే సేల్ అగ్రిమెంట్. నరసరావుపేట పట్టణంలో 100 ఎకరాలలో 6016 ఇళ్ల స్థలాల పట్టాలను నేడు లబ్ధిదారులకు అందజేయనున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో 16,810 ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వనున్నారు. నరసరావుపేటలో 300 చదరపు అడుగుల లో నిర్మితమైన 1327 టిడ్కో గృహాలకు ఒక్క రూపాయికే అగ్రిమెంట్ ద్వారా అక్కాచెల్లెళ్లకు అందించనున్నారు. 340 అడుగుల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న 10 గృహాలకు నేడు శంకుస్థాపన చేయనున్నారు.గృహ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది అందులో భాగంగా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు నాణ్యత తగ్గకుండా నిర్మాణాలు కొనసాగేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. నాడు నేడు పథకం కింద పాఠశాల భవనాల నిర్మాణంలో నాణ్యమైన వస్తువులు మాత్రమే కొనుగోలు చేయాలని పేరెంట్స్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం విజయవంతం కావడంతోహొ అదే విధానాన్ని ఆచరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వస్తువుల కొనుగోలు ఇప్పటికే టెండర్ ఆహ్వానించింది. స్టీల్, ఆర్టీసీ డోర్లు, విండో ఫ్రేమ్, డోర్ స్టేటస్, పివిసి టాయిలెట్ డోర్, తదితర గృహోపకరణాల కోసం రివర్స్ టెండరింగ్ ద్వారా నాణ్యమైన గృహోపకరణాలను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం మండలాల స్థాయిలోనే కమిటీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు గృహోపకరణాల నాణ్యతను పరిశీలించే విధంగా బాధ్యతలను అప్పగించనున్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులే కాకుండా మిగిలిన ప్రభుత్వ శాఖల అధికారులు కూడా ఈ కమిటీలో సభ్యులుగా వేస్తారు. ప్రతి 25 గృహాలను క్లస్టర్ గా ఏర్పాటు చేసి నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యే విధంగా కమిటీలు పర్యవేక్షించడం జరుగుతుంది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా కుట్రపూరితమైన ఆలోచనలతో దేవాలయాలు విధ్వంసానికి అను కుంటున్నాడు అనే విషయం రామ తీర్థం సంఘటన తో స్పష్టమైంది. రామతీర్థం లోని శ్రీరాములు విగ్రహం ధ్వంసం ఘటన పరిశీలించి గమనిస్తే ఆలయం కొండమీద ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సీసీ కెమెరాలను ఏర్పాటు ప్రారంభించనున్న సమయంలోనే జరగడంపై ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మాత్యులు చేరుకువాడ రంగనాథ రాజు ,నరసరావుపేట పార్లమెంట్ సభ్యులుహొ లావు శ్రీకృష్ణ దేవరాయలు , శాసనమండలి సభ్యులు ,చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ,నరసరావుపేట శాసనసభ్యులు.హొ ,జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ , జాయింట్ కలెక్టర్లు దినేష్ కుమార్ మరియు ప్రశాంతి , సబ్ కలెక్టర్ శ్రీ వాస్ నుపూర్ అజయ్ కుమార్ , జిల్లా నీటి వనరుల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి , నరసరావుపేట మునిసిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డి , ఎమ్మార్వో రమణ నాయక్‌హొ , ఎండిఓ బూసిరెడ్డిహొ మరియు అధికారులు, ప్రజలు, వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





















# రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

మధిర,జనవరి 03, ప్రజాపాలన :నేడు రాష్ట్రంలో దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను విధానాల అవలంభిస్తున్నాయి అని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఢిల్లీ రైతుల దీక్షకు మద్దతుగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయి అని రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఢిల్లీ రైతుల దీక్షకు మద్దతుగా ప్రజలంతా ఏకం కావాలని ఆయన కోరారు. వెంటనే రైతు వ్యతిరేక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రైతులు ఉద్యమం ఉధృతం చేస్తారని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్

## కేంద్రానికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన కేసీఆర్
## మధిరలో రైతు నిరసన దీక్షలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టాడని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు మందడపు నాగేశ్వరరావు బెజవాడ రవిబాబు శీలం నరసింహారావు మంద సైదులు, పావినేని రామనర్సయ్య మద్దాల ప్రభాకర్ మహిళా రైతు నాయకురాలు మందుడపు రాణి కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రి బాయి పూలే:డా.కోట రాంబాబు

కెవిఆర్ హాస్పిటల్ నందు ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



మధిర,జనవరి 03, ప్రజాపాలన :స్థానిక కె వి ఆర్ హాస్పిటల్ నందు హాస్పిటల్ అధినేత, ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యులు లిడా. కోట రాంబాబులి గారి ఆద్వర్యంలో సావిత్రి బాయి పూలే గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. డా. కోట రాంబాబు గారు సావిత్రి బాయి పూలే గారి ఫోటోకు పూలమాలలు అర్పించి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా కోట రాంబాబు గారు మాట్లాడుతూ... సావిత్రి బాయి పూలే గారు భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. మహిళల చదువుకోసం అనేక పాఠశాలలు స్థాపించి ఉచితంగా విద్యను అందించారు. మహిళా హక్కులే మానవ హక్కులు అని తొలిసారిగా నినదించిన మహిళ. మహిళలను చైతన్య పరచడానికి మహిళా సేవా మండలిని స్థాపించారు. ఈ కార్యక్రమంలో నామా రాంబాబు, నవీన్, సురేష్, రత్నాకర్, సంతోష్, హాస్పిటల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాజీ పురం నుండి మాటూరు పేట అడ్డరోడ్డు వరకు ముళ్ళకంప తీసివేత పనులు ప్రారంభం

మధిర, జనవరి 03, ప్రజాపాలన : అన్న ఫౌండేషన్‌లి ఆధ్వర్యంలో అంబారుపేట చెరువు కట్ట పనులు పూర్తిలి చేసుకొని లికాజీ పురం నుండి మాటూరు పేట అడ్డరోడ్డులి వరకు లిముళ్ళకంప తీసివేతలి కార్యక్రమాన్నికాజీ పురం లిసర్పంచ్ ఫర్ జానా బేగంలి గారులి మరియు గ్రామ పెద్దలు రహీమ్ వార్డు సభ్యులు సాహెబ్ గార్లు ప్రారంభించారుఅన్న ఫౌండేషన్‌లి ద్వారా జరుగుతున్న కార్యక్రమాల్ని అభినందిస్తూ గతంలో కాజీ పురం లో వలస ప్రాంతాలకు చెందిన కూలీలకు లికరోనా సమయంలో నిత్యావసర సరుకులు మాస్కులు పంపిణీ కూడా చేసినట్లుగా గుర్తు చేశారు.ప్రజలకు కరిగే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని లిఅన్న ఫౌండేషన్ టీం సభ్యులులి అభినందించారు




## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ




మధిర,జనవరి 03, ప్రజాపాలన : స్థానిక మెయిన్ రోడ్డు, వినాయకుని ఆలయం నందు మదిర సేవా సమితి కమిటీ వారు 2021 నూతన క్యాలెండర్ పంపిణీ నిమిత్తం అధ్యక్షులు ప్రసాదరావు గారి ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం నూతన క్యాలెండర్ ను దేవాలయ అర్చకులు శ్రీమాన్ ప్రసాదరావుగారి పూజ అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన దెందుకూరు గ్రామ సహకార పరపతి సొసైటీ చైర్మన్ శ్రీ కోట వెంకట కృష్ణ గారు చేతుల మీదుగా ఆవిష్కరించి పంపిణీ చేసినారులి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మధిర సేవా సమితి వారి సేవలను కొనియాడుతూ ఈ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ సందర్భంగా కొత్త సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆ భగవంతుడి ఆశీస్సులు మన అందరిమీద చల్లగా చూడాలని కరోనా ప్రభావం తగ్గాలని మనస్ఫూర్తిగా కోరినారు. ఈ కార్యక్రమంలో మధిర సేవాసమితి బాధ్యులు అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు కోమటిడీ శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ మిర్యాల కాశీ విశ్వేశ్వరరావు , కోశాధికారి యర్రా లక్ష్మణ్, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ షేక్ జహంగీర్, ఆర్గనైజింగ్ సెక్రటరి జంగా వెంకట నరసింహ రెడ్డి, గౌరవ సభ్యులు కోమటి సుధాకర్, మరియు పెద్దలు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కపిలవాయి జగన్ మోహన్ గారు, దోసపాటి సోమేశ్వరరావు గారు, వేములపల్లి విశ్వనాథం గారు ,దూపుకుంట్ల లక్ష్మీనారాయణ గారు, ఇరుకుల్ల సురేష్, అంగడాల రామకృష్ణ గారు, బండారు నరసింహారావు గార్లు, వంగవీటి రాజశేఖర్, విజయ్ న్యూస్ పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ... నేలకొండపల్లిలో నిరాహార దీక్షలు



పాలేరు నేలకొండపల్లి జనవరి 3 ప్రజాపాలన : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ,తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు. వ్యతిరేకంగా. నేలకొండపల్లి మండల కేంద్రంలో అఖిలపక్ష. పార్టీల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు. నిరాహార దీక్షలు చేపట్టారు కేంద్రంలో. నరేంద్ర మోడీ రైతుల పట్ల అనుసరిస్తున్న. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ. ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తూ మృతి. చెందిన రైతులకు నరేంద్ర మోడీ. మృతిచెందిన రైతులను ఆదుకోవాలని రైతు వ్యతిరేక చట్టాలను. రద్దు చేయాలని నిరాహార దీక్ష. చేపట్టిన రైతులు డిమాండ్ చేశారు. ఇప్పుడైనా నరేంద్రమోడీ ఆలోచించి రైతు లకు నష్టం జరిగే చట్టాలను రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడవర్తి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుండి నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్ కనక బండి సీత రాములు రచ్చ నరసింహారావు సి వై. పుల్లయ్య జెర్రిపోతుల అంజలి మారి శెట్టి వెంకటేశ్వర్లు బచ్చలకూరి నాగరాజు దోసపాటి శేఖర్ మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ కోసం మరో ఉద్యమం:డా.వెంకటేష్ నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 03 ( ప్రజాపాలన ) : గిరిజన యూనివర్సిటీ కోసం మరో ఉద్యమం చేస్తామని డా. వెంకటేష్ నాయక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద గిరిజన శక్తి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ అధ్యక్షులు రాజేష్ నాయక్, గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డా.వెంకటేష్ నాయక్,కార్యనిర్వహక అధ్యక్షులు శరత్ నాయక్, పత్రిక సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు గిరిజనులకు అన్యాయం జరుగుతుందని ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరు శాతం రిజర్వేషన్ అమలుచేశారు. కానీ ప్రత్యేక రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన యూనివర్సిటీ తక్షణమే ప్రారంభించాలన్నారు. గిరిజన రైతులకు పోడు భూములకు పట్టాలివ్వాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో ఎస్సి ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలను, గూడాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. కర్ణాటక తరహాలో తండా డెవలప్మెంట్ బోర్డు 10 వేల కోట్లతో ఒక ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వేరే శాఖలకు మల్లించకుండా గిరిజన అభివృద్ధికై వాటిని ఉపయోగించాలని గిరిజన శక్తి నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే ఎలక్షన్ లో గిరిజనులకు అన్యాయం చేసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పోరాటంలో గిరిజన శక్తి మీకు అండగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గిరిజన నిరుద్యోగ గర్జనను కూడా నిర్వహిస్తామని అదేవిధంగా జనవరి 10 వ తేదీన గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు - కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య%శీ% పై హైదరాబాదులో పెద్ద ఎత్తున అఖిల పక్ష పార్టీలతో.మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని గిరిజన శక్తి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఎఐటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాఘవన్ నాయక్,గిరిజన నాయకుడు విజయ్ నాయక్, రాము నాయక్ ఉప సర్పంచ్, కార్తిక్ నాయక్,నచిన్ నాయక్, మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్న కలయిక వాకర్స్ క్లబ్



మధిర, జనవరి 03, ప్రజాపాలన : కలయిక వాకర్స్ సభ్యులందరూ నూతన సంవత్సర సందర్భంగా ఆత్కురు పిల్లి గుట్ట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని వస్త్రాలు సమర్పించి, ధ్యానం చేసినారు. అనంతరం పిల్లి గుట్ట విశిష్టత ఆలయ పూజారి కుటుంబరావు వివరించారు. అనంతరం పరాంకుషం శ్రీనివాసరావు (లాబ్ శ్రీను) పొంగలి ప్రసాదం ను స్వీకరించారు. పిమ్మట కలయిక వాకర్స్ సభ్యుడైన కాజ శ్రీనివాసరావు . శ్రీదేవి దంపతులు. స్వామీ వారికి 20000/- విలువ గల వెండి చటారి ఇవ్వటానికి సమ్మతించారు. అలాగే కలయిక సభ్యులందరూ కలిసి 20000/- విలువ గల వెండి ప్లేట్ ఇవ్వటానికి అంగీకారం తెలిపారు.

## కట్టా వెంకటనర్సయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



మధిర, జనవరి 03, ప్రజాపాలన :మధిర మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శి శీలం నరసింహారావు, బెజవాడ రవి పేర్కొన్నారు. ఆదివారం కారు ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంతి భవనం ఎదురుగా గొల్లమందల బాబు రావు అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు.

## బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి



మధిర, జనవరి 03, ప్రజాపాలన : మడుపల్లి మున్సిపాలిటీ పరిధిలో బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సంఘ సంస్కర్త మహిళా విద్యకు జీవితాన్ని అంకితం చేసిన చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే మహిళల చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయురాలు అని స్మరించుకుంటూ అధిక బీసీల గల మడుపల్లి మున్సిపాలిటీలో బీసీల అనగారిన వర్గాల తమ జీవితాలను ధారపోసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.లిఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నాయకులు తోగరు ఓంకార్,కంభం శివకృష్ణ,జిల్లా కృష్ణారావు, రేగళ్ళసాంబశివరావు,గుండాల సర్వయ్య,చింతల వెంకటేశ్వర్లు, చింతల అచ్చయ్య,చింతల గోపిరాజు,కంభం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూరు మామిడితోటలో తోట ఉత్సవం కార్యక్రమం



మధిర,జనవరి 03, ప్రజాపాలన :వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఆత్కూరు మామిడితోటలో తోట ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేముల తిరుపతిరావు ఇలాన్ ఆగ్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు శ్రీదేవి దంపతులు గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు కపిలవాయి జగన్మోహన్ రావు మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు స్వామి సతీష్ దొడ్డ మురళి రిటైర్డ్ ఏసి టిఓ వేమూరు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కోట ధర్మాకు పరామర్శ

మధిర,జనవరి 03, ప్రజాపాలన :ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ కోట ధర్మను ఆదివారం %ు=ూ% నాయకులు మొండితోక సుధాకర్రావు, చెరుకూరి నాగార్జున ,యన్నం కోటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ధర్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



# 'లూసిఫర్' రీమేక్ లాంచ్ పై మెగా అప్ డేట్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన సూపర్ హిట్ పొలిటికల్ డ్రామా లూసిఫర్ తెలుగు రీమేక్ లో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సంగతి తెలిసినదే. తని ఒరువన్ (ధృవ-తెలుగు) ఫేం మోహన్ రాజా దర్శకత్వం వహిస్తారని ఇటీవల మెగాస్టార్ చిరంజీవి స్వయంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టును రామ్ చరణ్.. మెగా డిస్ట్రిబ్యూటర్ కం నిర్మాత ఎన్వీ(తిరుపతి) ప్రసాద్ తో కలిసి నిర్మిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. లూసిఫెర్ రీమేక్ జనవరి 20 నుండి హైదరాబాద్ పరిసరాల్లో తెరకెక్కనుంది. ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. మొదటి షెడ్యూల్ కు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలో వెల్లడించనున్నారని తెలిసింది. చిరు జనవరి 10 నాటికి ఆచార్య ప్రధాన షెడ్యూల్ ని పూర్తి చేసి మోహన్ రాజా టీమ్ కి అందుబాటులోకి రానున్నారు. లూసిఫర్ రీమేక్ కి ఇంకా టైటిల్ ఫైనల్ కాలేదు. ఈ మూవీ చిత్రీకరణకు వెళ్లేముందు చిరు సంక్రాంతి పండగ కోసం కొన్ని రోజుల విరామం తీసుకుంటారు. మరిన్ని వివరాలు వెల్లడికావాల్సి ఉంది.



# ఆచార్య.. రామ్ చరణ్ ఫస్ట్ లుక్ ఇదే?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో పొలిటికల్ డ్రామా ఆచార్యలో దాదాపు 40 నిమిషాల నిడివి ఉన్న ప్రత్యేక పాత్రలో రామ్ చరణ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. తెర ఆద్యంతం మెరుపులు మెరిపించే పాత్రలో చరణ్ ఆగ్రహావేశాలు హైలైట్ గా ఉంటాయంటూ ఒకటే ప్రచారం సాగిపోతోంది. అంతా బాగానే ఉంది కానీ.. అసలు ఈ పాత్ర గెటప్ ఎలా ఉండ నుంది? కొరటాల ఇంకా రివీల్ చేయరేం?.. కానీ ఈలోగానే ఒక ఫ్యాన్ మేడ్ పోస్టర్ అంతర్జాలంలో సునామీలా మారింది. ఇదే చరణ్ ఫస్ట్ లుక్ అన్నంతగా ఆ లుక్ ని డిజైన్ చేశారు అభిమాని. ఇది అధికారికమైనది కాదు. కానీ అది ఏ కోణంలో చూసినా తక్కువ కాదని అర్థమవుతోంది. అభిమాని పోస్టర్ ప్రతి బిట్ అద్భుతంగా కుదిరింది. ఒక రకంగా చరణ్ ని చూస్తుంటే మెగాస్టార్ అడవి దొంగ గెటప్ ను కాస్త పోలి ఉంది. 90లలో క్లాసిక్ అడవి దొంగ లో గిరజాల జుత్తుతో మాటలు రాని మూగవానిగా.. మోడ్రన్ సమాజంపై దండెత్తేవాడిగా .. ఎంతో బలవంతుడిగా చిరంజీవి కనిపిస్తాడు. ఇప్పుడు చరణ్ రూపం మోడ్రన్ టచ్ తో అలా కనిపిస్తోంది. ఆర్.ఆర్.ఆర్లో అల్లూరి సీతారామ రాజుగా నటిస్తున్న రామ్ చరణ్ చాలా మోడ్రన్ లుక్ తోనే కనిపిస్తున్నాడు. ఆ రూపాన్ని అడవి దొంగ రూపాన్ని మెర్జ్ చేసి ఈ డిజైన్ రూపొందించినట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి మెగా అభిమానులకు కనీసం రామ్ చరణ్ రూపాన్ని 'ఆచార్య' లో ఎలా ఉంటుం దో ఊహించుకునేందుకు ఇది ఉపకరిస్తుంది. ఈ రూపాన్ని సృష్టించిన అభిమాని కి డిజైన్ రెడీ చేయడానికి దాదాపు నాలుగు గంటలు పట్టిందట. తమ ఫేవరెట్ స్టార్ కి ఏదైనా ఇవ్వాలన్న తపనతో ఎంతో పట్టుదలగా దీనిని రూపొందించారని అర్థమవుతోంది. ప్రస్తుతం రామ్ చరణ్ కోవిడ్ 19 కి చికిత్స పొందుతున్న సంగతి తెలిసినదే. అతడు వేగంగా కోలుకుని తిరిగి ఆర్.ఆర్.ఆర్ సెట్స్ లో జాయిన్ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు.





# ఆ లక్కీ ఛాన్స్ బెల్లంకొండకే దక్కనుందా?



అతిలోక సుందరి శ్రీదేవి ఇప్పటికి ఎప్పటికి కోట్లాది మంది అభిమాన హీరోయిన్ అనడంలో సందేహం లేదు. సౌత్ నుండి ఉత్తరాది వెళ్లి అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా యావత్ ఇండియన్ సినీ ప్రేమికులను ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసిన శ్రీదేవి ఆల్ టైమ్ ఫేవరేట్ హీరోయిన్‌గా మారిపోయారు. అలాంటి దివంగత శ్రీదేవి వారసురాలు జాన్వీ కపూర్ ను టాలీవుడ్ కోలీవుడ్ లో నటింపజేసేందుకు చాలా మంది మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. పలువురు యంగ్ స్టార్స్ కూడా ఆమెతో నటించేందుకు ఉవ్విల్లూరుతున్నారు. అతిలోక సుందరి శ్రీదేవి తో నటించే అవకాశం ఎలాగూ రాదు కనుక ఆమె కూతురుతో అయినా నటించే అవకాశం వస్తే అంతకు మించిన అదృష్టం ఏమీ లేదు అన్నట్లుగా యంగ్ హీరోలు ఆమె వైపు చూస్తున్నారు. సౌత్ సినిమాలపై ఆమె అంతగా ఆసక్తి చూపించడం లేదు. హిందీ సినిమాలతోనే బిజీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో మన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కు ఈ అమ్మడు ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. చత్రపతి సినిమాను బెల్లంకొండ హిందీలో రీమేక్ చేయబోతున్నాడు. వివి వినాయక్ దర్శకత్వంలో రూపొందబోతున్న చత్రపతి రీమేక్ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ తో సంప్రదింపులు జరుపుతున్నారు. భారీ పారితోషికం ఆఫర్ చేయడంతో పాటు సూపర్ హిట్ రీమేక్ అది కూడా హిందీలో అవ్వడం వల్ల జాన్వీ ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. ఒరిజినల్ వర్షన్ లో శ్రియ నటించిన విషయం తెల్సిందే. మరి శ్రియ పాత్రను జాన్వి ఏ మేరకు రిప్లేస్ చేయగలదు అనేది చూడాలి.

# మళ్లీ షిఫ్ట్ అవ్వబోతున్న మోనాల్



గుజరాతీ ముద్దుగుమ్మ మోజాల్ గజ్జర్ చాలా సంవత్సరాల క్రితమే తెలుగులో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. కొన్ని సినిమాల్లో నటించిన మోనాల్ కు ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. దాంతో మలయాళం మరియు తమిళంలో కూడా చేసింది. అక్కడ ఆఫర్లు వస్తున్న నేపథ్యంలో సౌత్ కు షిఫ్ట్ అయ్యింది. దాదాపు మూడు సంవత్సరాలు సౌత్ లో ఉన్న మోనాల్ మలయాళం వ్యక్తితో ప్రేమ విఫలం అవ్వడంతో సౌత్ ఇండియాను వదిలేసి వెళ్లి పోయింది. ఉత్తరాదిన మరాఠీ గుజరాతీ సినిమాలు చేస్తూ వచ్చింది. బిగ్ బాస్ సీజన్ 4 మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీజన్ 4 లో లవ్ ట్రాక్ ను నడిపించిన మోనాల్ గజ్జర్ కు అనూహ్యంగా బిగ్ బాస్ కూడా మద్దతు ఇచ్చాడని ఆమెను ఎలిమినేట్ కాకుండా కాపాడారు అంటూ పుకార్లు వచ్చాయి. చివరి వారం వరకు కూడా మోనాల్ ను కంటిన్యూ చేసి అందరికి షాక్ ఇచ్చారు. మోనాల్ బిగ్ బాస్ తర్వాత మళ్లీ కెరీర్ పరంగా బిజీ అయ్యింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా చేస్తున్న అల్లుడు అదుర్స్ లో ఐటెం సాంగ్ చేసింది. అంతే కాకుండా ఓంకార్ చేస్తున్న డాన్స్ ప్లస్ కార్యక్రమంలో జడ్జ్ గా వ్యవహరిస్తుంది. సినిమాల్లో కూడా ఆఫర్లు వస్తున్నాయి. దాంతో మళ్లీ ఈ అమ్మడు హైదరాబాద్ కు షిఫ్ట్ అవ్వబోతున్నట్లుగా పేర్కొంది. చాలా రోజుల తర్వాత తన సొంత ప్రాంతం అహ్మదాబాద్ కు వెళ్లిన మోనాల్ అతి త్వరలోనే హైదరాబాద్ రాబోతున్నాను. అక్కడే ఉం టాను అంది. ఈ అమ్మడు బిబి హౌస్ లో ఉన్న సమయంలో అఖిల్ తో సన్నిహితంగా ఉంది. బయటకు వచ్చిన తర్వాత కూడా చాలా క్లోజ్ గా ఉం టున్నారు. దాంతో వీరిద్దరు కలిసి జీవించబోతున్నారా అనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి.



# రిలీజ్‌క్రైసిస్.. చందమామకే ఎందుకింత కష్టం?

చందమామ కాజల్ నటించిన రెండు సినిమాలు రిలీజ్ కి నోచుకోలేదు. ఒక సినిమా చిత్రీకరణ మధ్యలోనే ఆగిపోయింది. అసలింత కష్టం చందమామకే ఎందుకు? అన్నది ఆరా తీస్తే ఆసక్తికర సంగతులే తెలిసాయి. చందమామ నటించిన పారిస్ పారిస్ చిత్రీకరణ పూర్తయ్యి కూడా రిలీజ్ కాలేదు. క్వీన్ రీమేక్ గా తెరకెక్కిన ఈ సినిమా ఏ కారణం వల్ల ఆగిపోయిందో ఇప్పటికీ నిర్మాతలు వెల్లడించలేదు. మరోవైపు భారతీయుడు 2 సినిమా దర్శకనిర్మాతలు శంకర్ - లైకా సుభాష్కరణ్ మధ్య సమస్య తొలగిపోకపోవడంతో చిత్రీకరణ వాయిదాల పద్ధతిలో సాగుతోంది. ఇక చందమామ నటించిన వేరొక హిందీ సినిమా రిలీజ్ కోసం ఏడాది కాలంగా వేచి చూస్తోంది. ఎట్టకేలకు డిజిటల్ విడుదలను ఎంచుకోవడం ఆసక్తికర చర్చకు తావిచ్చింది. కాజల్ అగర్వాల్ నటించిన బాలీవుడ్ చిత్రం %--%ముంబై సాగా% గత ఎనిమిది నెలల నుండి విడుదల కోసం వేచి ఉంది. మహమ్మారి కారణంగానే వాయిదా పడిందని సమాచారం. తాజా ఇన్ఫో ప్రకారం..ప్రముఖ %ఓటి% ప్లాట్ ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ చిత్రం ప్రత్యేకమైన స్ట్రీమింగ్ హక్కులను కొనుగోలు చేయాలని భావిస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఈ చిత్రానికి సంజయ్ గుప్తా దర్శకత్వం వహించగా.. భూషణ్ కుమార్ కృష్ణన్ కుమార్ సహకారంతో నిర్మించారు. కాజల్ సహా జాన్ అబ్రహం - ఇమ్రాన్ హాష్మి ఇందులో ప్రధాన పాత్రల్లో నటించారు. అయినా చందమామకే ఎందుకింత రిలీజ్ క్రైసిస్...?!



# ఐ సీ యు చై.. నిహారిక రొమాన్స్ పీక్స్!

నూతన వధూవరులైన నిహారికా కొనిదేలా - చైతన్య జెవి వివాహం తరువాత మాల్దీవులలో హనీమూన్ ని ఆస్వాధించిన సంగతి తెలిసినదే. ఇటీవల హనీమూన్ నుండి తిరిగి హైదరాబాద్ కి వచ్చారు. 31 మిడ్ నైట్ స్నేహితులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా నిహారిక తమ హనీమూన్ ఫోటోలను నిరంతరం షేర్ చేస్తుంటే అవి అభిమానుల్లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో హనీమూన్ ట్రిప్ కి సంబంధించిన రొమాంటిక్ ఫోటోల్ని షేర్ చేసింది. బులుగు జిలుగు సముద్రం చెంత హబ్బీ చైతన్యతో నిహారిక రొమాన్స్ కి సంబంధించిన ఫోటో వైరల్ గా మారింది. ఐ సీ యు చై అన్న క్యాప్షన్ తో ఉన్న ఈ ఫోటో ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉంది. వేరొక ఫోటోలో నిహారిక సోలోగా కనిపిస్తోంది. ఆకాశం సముద్రం కలిసే చోట నన్ను కలుసుకోండి! అంటూ టీజింగ్ వ్యాఖ్యను జోడించింది ఈ ఫోటోకి. నాగ బాబు కుమార్తె నిహారికా కొణిదెల - చైతన్య జెవి వివాహం ఉదయ్ పూర్ ఉదయ్ విలాస్ లో అత్యంత వైభవంగా జరిగింది. బిజినెస్ స్ట్రాటజిస్ట్ టెక్కీ అయిన చైతన్య జొన్నలగడ్డ గుంటూరు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జె. ప్రభాకర్ రావు కుమారుడు అన్న సంగతి తెలిసినదే.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com